ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 40 పేజీలు :12 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : కాకినాడ | శుక్రవారం 17 అక్టోబర్ 2025 | వెల : 5/-రూ ॥

VOLUME :9 ISSUE : 40 PAGES :12 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : KAKINADA | FRI 17 OCTOBER 2025 | PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




# చంద్రబాబు, పవన్ విజన్ అద్భుతం...
# ఏపీకి అండగా ఉంటాం

- కర్నూలు జిల్లా నన్నూరులో ప్రధాని మోదీ భారీ బహిరంగ సభ
- రూ.13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు వర్చువల్ శ్రీకారం
- డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఏపీలో శరవేగంగా అభివృద్ధి అని వెల్లడి
- చంద్రబాబు, పవన్ కల్యాణ్ నాయకత్వాన్ని కొనియాడిన ప్రధాని
- వికసిత్ భారత్' లక్ష్య సాధనలో ఏపీ కీలక భాగస్వామి అని ప్రశంస
- రాయలసీమ అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని హామీ

వివరాలు 2లో..


## ప్రగతి వేగం పెంచడంలో ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారు

● కర్నూలు సభలో ప్రధాని మోదీపై సీఎం చంద్రబాబు ప్రశంసలు ● డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఏపీకి పెట్టుబడుల వెల్లువన్న ముఖ్యమంత్రి ● జీఎస్టీ 2.0తో ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.15 వేల ఆదా అని వెల్లడి ● కేంద్రం సహకారంతోనే సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయన్న సీఎం ●త్వరలోనే రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని హామీ

## బొబ్బర్లంక- రావులపాలెం రోడ్డులో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్

- ఫిర్యాదులు పట్టించుకోని అధికారుల నిర్లక్ష్యంపై భక్తుల ఆగ్రహం
- అక్రమాలకు వెన్నుదన్నుగా మారిన పంచాయతీ యంత్రాంగం




**ఆత్రేయపురం, పెన్ పవర్ అక్టోబర్ 16**కోనసీమ జిల్లా బొబ్బర్లంక – రావులపాలెం రహదారిపై అక్రమ నిర్మాణాలు, బ్రాందీ షాపులు విస్తరించి పోతున్నా అధికారులు కళ్ళుమూసుకుని చూడడం భక్తుల్లో తీవ్ర అసహనానికి కారణమైంది. వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి ప్రతీ రోజూ వెళ్ళే భక్తులు రాకపోకల్లో ఇబ్బందులు పడుతుండగా, రహదారి రెండు వైపులా పెరిగిపోతున్న నిర్మాణాలు రవాణాకు అడ్డంకిగా మారాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంలో పలుమార్లు ప్రజలు, భక్తులు సంబంధిత శాఖలకు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపించారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల అక్రమాలు మరింత బలపడ్డాయని స్థానికులు మండిపడ్డారు.కోనసీమ నీటిపారుదల ప్రాజెక్టు వైస్ చైర్మన్ కరుటూరి నరసింహరావు మాట్లాడుతూ ౹ ప్రజలు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా అధికారుల నుంచి స్పందన లేకపోవడం దారుణం. రహదారిపై నడుస్తున్న బ్రాందీ షాపులు భక్తుల ఆధ్యాత్మికతను అవమానపరుస్తున్నాయి. వెంటనే ఈ షాపులను మూసివేయకపోతే భక్తులతో కలిసి తీవ్రంగా ఆందోళన చేపడతాం అని హెచ్చరించారు.భక్తుల సౌకర్యార్థం ఈ మార్గాన్ని పరిశుభ్రంగా, నిర్బంధరహితంగా ఉంచేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు.

## గుజరాత్ రాజకీయాల్లో కీలక పరిణామం..
## సీఎం తప్ప మంత్రులు మొత్తం రాజీనామా

- ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మినహా తప్పుకున్న మంత్రులు
- నేడు మధ్యాహ్నం మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ
- పునర్వ్యవస్థీకరణకు అనుగుణంగా రాజీనామా

వివరాలు 2లో..

పెన్ పవర్ డెస్క్:గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మినహా మిగిలిన మంత్రులందరూ తమ పదవులకు రాజీనామా చేశారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకు మార్గం సుగమం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు.



## నవంబర్ 14న కోర్టుకు రండి..
## దగ్గుబాటి హీరోలకు న్యాయస్థానం ఆదేశం

- హెూటల్ కూల్చివేత కేసులో దగ్గుబాటి ఫ్యామిలీకి చిక్కులు
- వెంకటేశ్, రానా, సురేశ్ బాబు, అభిరామ్‌పై కేసు నమోదు
- నవంబర్ 14న వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశం
- పర్సనల్ బాండ్ సమర్పించాలని సూచించిన నాంపల్లి కోర్టు
- కోర్టు ఆదేశాలను ధిక్కరించారన్న ఆరోపణలపై విచారణ



పెన్ పవర్ డెస్క్:ప్రముఖ సినీ నటులు దగ్గుబాటి వెంకటేశ్, రానాలతో పాటు నిర్మాత సురేశ్ బాబు, అభిరామ్‌లకు నాంపల్లి కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఫిల్మ్‌నగర్‌లోని ఓ హెూటల్ కూల్చివేతకు సంబంధించిన కేసులో

వివరాలు 2లో..

## ప్రభుత్వ కొనసాగింపుతో ఏపీ నెంబర్ వన్ కావడం గ్యారంటీ

- ఏపీపై ప్రధానికి అపారమైన ప్రేమ.. అడిగినవన్నీ ఇస్తున్నారన్న లోకేశ్
- నన్నూరులో "సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్" బహిరంగ సభ
- ప్రధాని మోదీపై నారా లోకేశ్ ప్రశంసలు



పెన్ పవర్ డెస్క్:స్థిరమైన ప్రభుత్వం కొనసాగితేనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమని, ప్రధానిగా నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి బాధ్యతలు చేపట్టడం వల్లే భారతదేశం ప్రపంచంలో పదో స్థానం నుంచి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్,

వివరాలు 2లో..

## మోదీ ఒక కర్మయోగి.. ఆయన రెండు తరాలను నడుపుతున్నారు



పెన్ పవర్ డెస్క్:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏ విధమైన ఫలితాలూ ఆశించకుండా దేశం కోసం పనిచేసే ఒక కర్మయోగి అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొనియాడారు. దేశ సేవే లక్ష్యంగా ప్రధాని ముందుకు సాగుతున్నారని ఆయన ప్రశంసించారు. కర్నూలు శివారు నన్నూరు వద్ద నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్' బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని

వివరాలు 2లో..

- ప్రధాని మోదీపై పవన్ కల్యాణ్ ప్రశంసల వర్షం
- ఫలితం ఆశించని కర్మయోగి మోదీ అని కితాబు
- కూటమి ప్రభుత్వం కనీసం 15 ఏళ్లు కొనసాగాలని ఆకాంక్ష

## యుద్ధానికి ముందే సేనాని పారిపోయాడు
## ప్రశాంత్ కిశోర్ పై బీజేపీ సెటైర్లు




- బీహార్ ఎన్నికల బరి నుంచి తప్పుకున్న ప్రశాంత్ కిశోర్
- సేనాని పారిపోయాడు... సైన్యం పరిస్థితి ఏమిటన్న అనురాగ్ ఠాకూర్
- పీకే తెలివైన వ్యాపారవేత్త అన్న పూనావాలా

పెన్ పవర్ డెస్క్:బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని జన్ సూరజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ (పీకే) ప్రకటించడం రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీసింది.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# పవన్... స్వపక్షంలో విపక్షం

పవన్ కల్యాణ్.. హీరోగా..ఓ పొలిటీషియన్‌గా ఈ పేరే ఓ బ్రాండ్. పార్టీ పెట్టి పదేళ్లు పోరాడిన పవన్..అప్పట్లో వైసీపీ ప్రభుత్వ తీరుపై ఓ రేంజ్‌లో మండిపడేవారు. ఎప్పటికప్పుడు సమస్యలను ఎక్స్‌పోజ్ చేస్తూ..ప్రశ్నించే గళంగా ప్రజల మన్ననలను పొందారు పవర్ స్టార్. ఇప్పుడాయన ఫ్యూర్ పొలిటిషయన్. అయినా సరే తానేం మారలేదంటున్నారు పవన్. ఎప్పుడూ ప్రజల పక్షామే..జనం సమస్యే తన ఎజెండా అన్నట్లుగా కూటమి ప్రభుత్వంలో అపోజిషన్ పాత్ర పోషిస్తున్నారుఏ చిన్న అంశమైన విపక్ష వైసీపీ కంటే పవన్ స్పందిస్తున్నారు. ఉపముఖ్యమంత్రి హోదాలో ఎక్కడికి వెళ్లినా ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న పవన్..వాటి పరిష్కారంపై స్పెషల్ కాన్సంట్రేషన్ పెడుతున్నారు. లేటెస్ట్‌గా కాకినాడ జిల్లాలో సముద్ర కాలుష్యంపై క్షేత్రస్థాయి పర్యటన చేసిన పవన్..పీసీబీ అధికారులతో సమీక్షించి కాలుష్యం నివారణకు పకడ్బందీ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. ఉప్పాడ మత్స్యకారుల సమస్యలను పరిష్కరించేందుకు టైమ్ బాండ్ ఫిక్స్ చేసుకున్నారు. సమస్యలను పరిష్కరించలేని నాడు రాజకీయాల నుంచి తప్పుకుంటాననంటూ బోల్డ్ స్టేట్‌మెంట్ ఇచ్చి చర్చకు దారి తీశారు.ఇక మంత్రివర్గ సమావేశంలో లులు గ్రూప్ విషయంలో ఏకంగా ప్రశ్నల వర్షమే కురిపించారు పవన్. లులు గ్రూప్ పెట్టే కండిషన్లతో ఏపీకి వచ్చే పెట్టుబడులు ఎన్ని.? ఇచ్చే ఉపాధి ఎంత అనే అంశాలపై ఆయన అధికారులను ప్రశ్నిలు వేస్తూ ఉక్కిరి బిక్కిరి చేసేశారట. ఎంతో విలువైన భూముల ఇస్తే ఆ పరిశ్రమలు ద్వారా స్థానికులకు వచ్చే లబ్ది ఎంత అనేదానిపై పవన్ వాయిస్ రేజ్ చేశారట. ఇక ఉచిత పథకాలు ఎవరికి.? ఎందుకు? అనే కోణంలో పవన్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి.ఏపీలో యువత ఉచితాలు, సంక్షేమ పథకాలు అడగడం లేదు..25 సంవత్సరాల భవితను కోరుకుంటున్నారని పవన్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. అయితే రాష్ట్ర సర్కారులో కీలక భాగస్వామిగా ఉన్న పవన్..ఉచిత పథకాలు ఎవరూ కోరుకోవడం లేదని చెప్పడం విమర్శలకు దారితీసింది. అయితే తన అభిప్రాయాన్ని ఓపెన్‌గా చెప్పేయడం పవన్ నైజం. అధికారంలోకి వచ్చిన కొత్తలో కాకినాడ రేషన్ బియ్యం ఇష్యూలో సీజ్ ది షిప్ అని అందరి దృష్టిని ఆకర్షించారు.పవన్ వ్యాఖ్యలు కూటమిలో అసంతృప్తి రాగం అన్నట్లుగానే బయటికి కనిపిస్తున్నాయి. కానీ పవన్ కల్యాణ్ రూటెప్పుడు సెపరేటు. ఆయనకు వామపక్ష భావజాలం అంటే ఇష్టం. చేగువేరా సిద్ధాంతాలను తన ప్రసంగాల్లో ప్రస్తావిస్తూ..నిత్యం ప్రశ్నించే గళంగా ఉండేందుకు ఇష్టం పడతారు. ఇప్పుడు అధికారంలో ఉన్నా..కొన్ని విషయాల్లో ప్రజా కోణంలో..ఓపెన్‌గానే తన అభిప్రాయాన్ని చెప్పేస్తున్నారు. సేనాని కామెంట్స్‌ను వైసీపీ అస్త్రంగా మల్చుకునే ప్రయత్నం చేస్తోంది. అధికారంలో ఉండి..పైగా కూటమిలో భాగస్వామిగా కొనసాగుతూ..పవన్ ఫ్యూచర్ బేస్డ్‌గానే వాయిస్ రేజ్ చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. రేపటి రోజున ఏదైనా ఇష్యూపై చర్చ జరిగినప్పుడు తాను అప్పుడే వ్యతిరేకించానని చెప్పుకునేందుకు..పైగా ప్రభుత్వంలో ఉన్నా తాను మౌనంగా లేనని చెప్పేందుకే ఎప్పటికప్పుడు తన ఒపీనియస్ వ్యక్తం చేస్తున్నారట.ప్రభుత్వాన్ని మేలుకొలిపేలా..పవన్ తన అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారనే చర్చకు జరుగుతోంది. ప్రభుత్వం తరపున బాధ్యతాయుతమైన నాయకుడిగా.. డిప్యూటీ సీఎం హోదాలోనే రెస్పాండ్ అవుతున్నారే తప్ప..కూటమిలో అసంతృప్తి అనో..మరో రకంగానే డైవర్ట్ చేయాల్సిన అవసరం లేదంటున్నాయి జనసేన వర్గాలు. ఏదేమైనా పవన్ ప్రశ్నించే గళంగానే ఉంటుండటం ఆసక్తిరేపుతోంది.

# చంద్రబాబు, పవన్ విజన్ అద్భుతం.. ఏపీకి అండగా ఉంటాం

ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా పనిచేయడంతో అభివృద్ధి పరుగులు పెడుతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రూపంలో రాష్ట్రానికి శక్తిమంతమైన నాయకత్వం లభించిందని, ఈ డబుల్ ఇంజిన్ సర్కార్ పాలనలో గత 16 నెలలుగా ఏపీ అపూర్వ ప్రగతి సాధిస్తోందని ప్రశంసించారు. గురువారం కర్నూలు జిల్లా నన్నూరు వద్ద నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్' భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు.

**రూ.13,429 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం**

ఈ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన, చేపట్టనున్న రూ.13,429 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు వర్చువల్ విధానంలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. విద్యుత్, రైల్వే, జాతీయ రహదారులు, రక్షణ రంగాలకు చెందిన ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలో కనెక్టివిటీని బలోపేతం చేస్తాయని, పరిశ్రమలకు ఊతమిచ్చి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని ఆయన వివరించారు. ముఖ్యంగా ఈ ప్రాజెక్టుల వల్ల కర్నూలుతో పాటు పరిసర ప్రాంతాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.

**చంద్రబాబు, పవన్‌లపై ప్రశంసల వర్షం**

రాష్ట్ర నాయకత్వంపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. "ఏపీలో విజన్ ఉన్న చంద్రబాబు, పవన్ కల్యాణ్ లాంటి నేతలు ఉన్నారు. వారికి కేంద్ర ప్రభుత్వ పూర్తి సహకారం కూడా ఉంది. వీరి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళుతోంది" అని అన్నారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తెలుగులో "సోదర సోదరీమణులకు నమస్కారం" అంటూ ప్రసంగాన్ని ప్రారంభించిన మోదీ, అహోబిళం, మహానంది, మంత్రాలయం స్వాముల ఆశీస్సులు కోరుకుంటున్నట్లు తెలిపారు. తన జన్మస్థలమైన గుజరాత్‌లోని సోమనాథుడిని, కాశీ విశ్వనాథుడిని, శ్రీశైలం మల్లికార్జున స్వామిని స్మరించుకున్నారు.

**డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ప్రగతి పరుగులు**

ఢిల్లీ, అమరావతి కలిసి పనిచేస్తుండటంతో అభివృద్ధి వేగంగా సాగుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "గత 16 నెలల్లో డబుల్ ఇంజిన్ సర్కార్ కారణంగా ఏపీ అనూహ్య ప్రగతి సాధిస్తోంది. 2047 నాటికి మన దేశం వికసిత భారత్‌గా మారాలన్న లక్ష్యంలో ఆంధ్రప్రదేశ్ తన వంతు కీలక సహకారం అందిస్తోంది. 21వ శతాబ్దం 140 కోట్ల భారతీయులది" అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలే ప్రాధాన్యంగా తమ ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని, అభివృద్ధే తమ విధానమని స్పష్టం చేశారు.

**రాయలసీమ అభివృద్ధికి పెద్దపీట**

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే రాయలసీమ అభివృద్ధి చాలా ముఖ్యమని ప్రధాని నొక్కిచెప్పారు. ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పలు ప్రాజెక్టులు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఓర్వకల్లు, కొప్పర్తిలలో ఏర్పాటు చేస్తున్న పారిశ్రామిక కారిడార్లు రాయలసీమ రూపురేఖలను మారుస్తాయని, ఇక్కడ పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన వివరించారు.

**పెట్టుబడులకు స్వర్గధామంగా ఏపీ**

ఆంధ్రప్రదేశ్, భారతదేశ అభివృద్ధిని ప్రపంచమంతా గమనిస్తోందని ప్రధాని అన్నారు. గూగుల్ లాంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థ ఏపీలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చిందని గుర్తుచేశారు. "అమెరికా వెలుపల తమ అతిపెద్ద పెట్టుబడిని ఏపీలో పెడుతున్నట్లు గూగుల్ సీఈఓ స్వయంగా చెప్పారు. విశాఖలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్, డేటా సెంటర్, సబ్–సీ కేబుల్ వంటి భారీ ప్రాజెక్టులు రాబోతున్నాయి. ఈ సబ్–సీ కేబుల్ వ్యవస్థకు విశాఖ గేట్‌వేగా మారనుంది" అని మోదీ తెలిపారు.

**ఇంధన రంగంలో ఏపీ కీలక పాత్ర**

దేశ ఇంధన భద్రతలో ఏపీ కీలక పాత్ర పోషిస్తోందని ప్రధాని కొనియాడారు. గతంలో దేశంలో విద్యుత్ సంక్షోభాలు ఉండేవని, ఇప్పుడు తమ ప్రభుత్వం క్లీన్ ఎనర్జీ ఉత్పత్తిలో రికార్డులు సృష్టిస్తోందని అన్నారు. దేశంలో తలసరి విద్యుత్ వినియోగం 1400 యూనిట్లకు పెరిగిందని, ప్రతి ఇంటికి, పరిశ్రమకు సరిపడా విద్యుత్ అందుబాటులో ఉందని చెప్పారు. చిత్తూరు ఎల్‌పీజీ బాట్లింగ్ ప్లాంట్ రోజుకు 20 వేల సిలిండర్లు నింపే సామర్థ్యంతో పనిచేస్తోందని, సహజవాయువు పైప్‌లైన్‌తో 15 లక్షల ఇళ్లకు గ్యాస్ సరఫరా అవుతుందని వివరించారు.

# ప్రగతి వేగం పెంచడంలో ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారు

ఎన్డీఏ డబుల్ ఇంజన్ సర్కార్ తో ఆంధ్రప్రదేశ్ కు రెట్టింపు ప్రయోజనాలు దక్కుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు వస్తున్నాయని అన్నారు. గురువారం కర్నూలులో ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్, బచత్ ఉత్సవ్ బహిరంగ సభలో సీఎం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశ ప్రగతి వేగాన్ని పెంచటంలో ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారని సీఎం ప్రశంసించారు.

**మోదీ 21వ శతాబ్దపు నేత**

ప్రధాని నరేంద్ర మోదీని '21వ శతాబ్దపు నేత'గా అభివర్ణించిన చంద్రబాబు, ఆయన నాయకత్వ పటిమను కొనియాడారు. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా 25 ఏళ్ల ప్రజాసేవను పూర్తి చేసుకున్న మోదీకి అభినందనలు తెలిపారు. తాను ఎందరో ప్రధానులను చూశానని, కానీ మోదీలా విశ్రాంతి లేకుండా అంకితభావంతో పనిచేసే ప్రగతిశీల నేతను చూడలేదని అన్నారు. "సరైన సమయంలో, సరైన చోట, సరైన నేతగా ప్రధాని స్థానంలో మోదీ ఉన్నారు. ఆయన తీసుకువచ్చిన సంస్కరణలు దేశానికి గేమ్ చేంజర్లుగా మారాయి," అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. మోదీ సంకల్పం వల్లే 11 ఏళ్ల క్రితం 11వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ నేడు ప్రపంచంలో 4వ స్థానానికి చేరిందని, 'వికసిత్ భారత్' లక్ష్యంతో 2047 నాటికి దేశం సూపర్ పవర్‌గా అవతరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సైనికపరంగా 'ఆపరేషన్ సింధూర్' ద్వారా భారత్ సత్తాను ప్రపంచానికి చాటారని గుర్తుచేశారు.

**జీఎస్టీ 2.0తో ప్రజలకు సూపర్ సేవింగ్స్**

'ఒకే దేశం – ఒకే పన్ను – ఒకే మార్కెట్' నినాదంతో ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన జీఎస్టీ విధానంలో చేపట్టిన తాజా సంస్కరణలు చారిత్రాత్మకమని ముఖ్యమంత్రి అన్నారు. జీఎస్టీ 2.0తో దేశంలోని 99 శాతం వస్తువులు 0 నుంచి 5 శాతం పన్ను పరిధిలోకి వచ్చాయని, ఫలితంగా నిత్యావసర వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయని వివరించారు. ఈ పన్ను తగ్గింపు వల్ల పేద, మధ్యతరగతి వర్గాలకు ఎంతో ఉపశమనం కలిగిందన్నారు. "ఈ సంస్కరణల ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి సుమారు రూ.15 వేల వరకు ఆదా అవుతుంది. విద్యార్థులు, రైతులు, చిరు వ్యాపారులు, కార్మికులు ఇలా సమాజంలోని అన్ని వర్గాలకూ ప్రయోజనం చేకూరుతోంది," అని చంద్రబాబు పేర్కొన్నారు. దసరా నుంచి దీపావళి వరకు జీఎస్టీ సంస్కరణలను పండుగలా నిర్వహిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 98 వేల అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. 'బచత్ ఉత్సవ్' కాస్తా ఇప్పుడు ప్రజల 'భరోసా ఉత్సవ్'గా మారిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

**కేంద్రం అండతో రాష్ట్రం ప్రగతి పథంలో**

డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల రాష్ట్రానికి కలుగుతున్న ప్రయోజనాలను చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' పథకాలు కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే 'సూపర్ హిట్' అయ్యాయని స్పష్టం చేశారు. మెగా డీఎస్సీ, పీఎం కిసాన్–అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, తల్లికి వందనం, దీపం–2.0, పెన్షన్ల పంపిణీ వంటి పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. కేంద్రం అండతోనే అమరావతిని నిలబెట్టామని, పోలవరాన్ని గాడిన పెట్టామని, విశాఖ ఉక్కును బలోపేతం చేశామని అన్నారు. ప్రధాని మోదీ ఇచ్చిన 'స్వదేశీ' మంత్రం బ్రహ్మాస్త్రంలా పనిచేస్తుందని, సెమీ కండక్టర్ల నుంచి శాటిలైట్ల వరకు, చిప్‌ల నుంచి షిప్‌ల వరకు ఏపీలోనే తయారు చేసేలా కార్యాచరణ రూపొందించామని వివరించారు.

**రాయలసీమకు హైకోర్టు బెంచ్.. పెట్టుబడుల వెల్లువ**

రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయని, విశాఖలో ఆర్సెల్లార్ మిట్టల్, 15 బిలియన్ డాలర్లతో గూగుల్ ఏఐ డేటా హబ్, నెల్లూరులో బీపీసీఎల్ రిఫైనరీ వంటి భారీ ప్రాజెక్టులు వస్తున్నాయని చంద్రబాబు తెలిపారు. రాయలసీమ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలోనే ఇక్కడ హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయనున్నట్లు సభాముఖంగా ప్రకటించారు. రాయలసీమలో స్టీల్, స్పేస్, డిఫెన్స్, ఏరోస్పేస్, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్ల తయారీ,

గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి పరిశ్రమలు రానున్నాయని వెల్లడించారు. సెమీ కండక్టర్ యూనిట్, క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు సహకరించిన ప్రధాని మోదీకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో విద్యుత్, రైల్వే, హైవే, రక్షణ రంగాలకు చెందిన రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసినట్లు గుర్తుచేశారు. బీహార్‌లో జరగబోయే ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందని చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ కొనసాగింపుతో ఏపీ నెంబర్ వన్ కావడం గ్యారంటీ

- మొదటి పేజి తరువాయి

విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్‌పోస్ట్ సమీపంలో నిర్వహించిన "సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్" బహిరంగ సభలో లోకేశ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హాజరయ్యారు.

**ఇక్కడి ప్రజలంటే ఆయనకు ప్రేమ**

ఆంధ్రప్రదేశ్ అన్నా, ఇక్కడి ప్రజలు అన్నా ప్రధాని మోదీజీకి అపారమైన ప్రేమ. 16 నెలల్లో నాలుగుసార్లు రాష్ట్రానికి వచ్చారు, మనం అడిగిన అన్ని కోరికలు తీరుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో నంబర్ వన్ కావాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. గుజరాత్ లో ప్రభుత్వ కొనసాగింపు వల్లే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందింది. స్థిరమైన అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు అనేది ముఖ్యం. ప్రధాని నరేంద్ర మోదీ వరుసగా మూడుసార్లు ప్రధాని కావడం వల్లే ప్రపంచంలో 10 నుంచి 4వ అతి పెద్ద ఎకానమీగా అభివృద్ధి చెందింది. సంక్షేమం – అభివృద్ధి ప్రజా ప్రభుత్వానికి జోడెద్దుల బండి లాంటివి, కూటమి ప్రభుత్వాన్ని కొనసాగిస్తే ఏపీ అన్ని రంగాల్లో నంబర్ వన్ కావడం గ్యారంటీ. పవర్ ఫుల్ పీపుల్ మేక్స్ పవర్ ప్లేసెస్. పౌరుషాల గడ్డ ఉమ్మడి కర్నూలు జిల్లా. బ్రిటీష్ వాళ్ళను గడగడ లాడించిన ఉయ్యాలవాడ నరసింహ రెడ్డి గారు, ముత్తుకూరు గౌడప్ప గారు జన్మించిన గొప్ప నేల ఉమ్మడి కర్నూలు జిల్లా. కర్నూలు జిల్లా ప్రజల రాజసం కొండారెడ్డి బురుజు.

**రెండు పండుగలు ఒకేసారి!**

సూపర్ జీఎస్టీ %–% సూపర్ సేవింగ్స్ తో దసరా, దీపావళి కలిపి ఒకేసారి వచ్చినట్లుగా ఉంది. అలాంటి సూపర్ పండుగను 140 కోట్ల ప్రజలకు అందించారు మన ప్రధాని నమో. పేద, మధ్య తరగతి ప్రజల పై పన్నుల భారం తగ్గించారు. ట్యాక్స్ తగ్గడం వలన ఒక్కో పేద, మధ్య తరగతి కుటుంబానికి ఏడాదికి 15 వేలు మిగులుతుంది. జీఎస్టీ తగ్గించాలని నిర్ణయం తీసుకున్నప్పుడు అధికారులు ప్రభుత్వానికి వేల కోట్ల నష్టం వస్తుందని చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు దేశానికి లాభం జరుగుతుందని నమో అన్నారు. నిత్యావసరాలు, విద్య, వైద్యం, వ్యవసాయం... ఇలా పేద, మధ్య తరగతి ప్రజలు ఉపయోగించే ప్రతి వస్తువు పై జీఎస్టీ తగ్గించారు. జీఎస్టీ తగ్గడంతో ప్రజలు పండగ చేసుకుంటున్నారు.

పేద ప్రజల చిరునవ్వే మన నమోకి పండగ. పేద ప్రజల ఆనందమే మన నమోకి పండగ. పేదరికం లేని దేశమే మన నమో కల. జీఎస్టీ తగ్గించాలని ప్రధాని నిర్ణయం తీసుకున్న తరువాత మన ఫైనాన్స్ మంత్రి కేశవ్ వచ్చి దాదాపు 8 వేల కోట్లు నష్టపోతామని ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు ... పేద ప్రజలకు 8 వేల కోట్ల లాభం జరుగుతుంది కదా అని సీఎం అన్నారు. నమో ఏ నిర్ణయం తీసుకున్నా అది ప్రజల మంచి కోసమే, దానికి చంద్రబాబు గారు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు.

**మూడు అంశాల్లో క్లారిటీ కావాలని అడిగారు**

కేంద్రంలో మన నమో ... రాష్ట్రంలో మన సీబీఎన్. ఇది డబుల్ ఇంజిన్ సర్కార్ కాదు డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్. ప్రధాని సహాయంతో విశాఖ ఉక్కును కాపాడుకున్నాం. విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు చేసుకున్నాం. పోలవరం పనులు వేగవంతం అయ్యాయి. అమరావతి పనులు వేగంగా జరగడానికి, కర్నూలులో హై కోర్టు బెంచ్ ఏర్పాటుకు సహకరిస్తున్నారు. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాష్ట్రం లో ఏర్పాటు చెయ్యమని కంపెనీ వాళ్లను కోరినప్పుడు వాళ్లు మాకు మూడు అంశాల్లో క్లారిటీ కావాలని అడిగారు. వెంటనే మన ముఖ్యమంత్రి ప్రధానిని కలిసి చెప్పిన వెంటనే ఆయన దానికి అంగీకరించారు. నమో సహకారం వల్లే భారత్ లో అతి పెద్ద స్టీల్ ప్లాంట్ ఆంధ్రప్రదేశ్ కు వచ్చింది. గూగుల్, స్పేస్ సిటీ , డ్రోన్ సిటీ, కొప్పర్తి, ఓర్వకల్ ఇండస్ట్రియల్ నోడ్, బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తోంది. దట్ ఈజ్ ద పవర్ ఆఫ్ డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కార్.

**దానికి ప్రత్యామ్నాయం లేదు... వాళ్లకు దిమ్మదిరిగిపోయింది!**

నమో అంటే విక్టరీ. ఆయన ఏ కార్యక్రమం ప్రారంభించినా విజయమే. గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత దేశానికి ప్రధానిగా నమో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్నారు. కష్టపడి పనిచేయడానికి ప్రత్యామ్నాయం లేదు. 25 ఏళ్లు అధికారంలో ఉన్నా మన నమో మొదటి రోజు ఎంత కష్టపడ్డారో ఇప్పటికీ అంతే హార్డ్ వర్క్ చేస్తూనే ఉన్నారు. గుజరాత్ ను పవర్ ఫుల్ స్టేట్ గా మార్చారు. ఇప్పుడు భారత దేశాన్ని సూపర్ పవర్ గా మారుస్తున్నారు.గతంలో ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు. మన దేశ ప్రభుత్వాలు యూఎన్ దగ్గరకో, ఇతర దేశాల దగ్గరకో వెళ్లి సాయం కోరేవారు. మన నమో రూటే సెపరేటు. పహల్గాంలో నమో కొట్టిన దెబ్బకి పాకిస్థాన్ దిమ్మ తిరిగిపోయింది. అమెరికా ట్యాక్సులు పెంచితే పెద్ద పెద్ద దేశాలు కూడా వణికిపోయాయి. నమో ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలతో ధైర్యంగా ముందుకు సాగుతున్నారు. నమోకి దేశ ప్రజలు అంటే నమ్మకం.. మనకి నమో అంటే నమ్మకం. ఆ నమ్మకమే దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తోందని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# గుజరాత్ రాజకీయాల్లో కీలక పరిణామం.. సీఎం తప్ప మంత్రులు మొత్తం రాజీనామా

- మొదటి పేజి తరువాయి

శుక్రవారం మధ్యాహ్నం 12:39 గంటలకు నూతన మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనుంది. "ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తన మంత్రివర్గాన్ని శుక్రవారం మధ్యాహ్నం విస్తరించనున్నారు" అని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది.మంత్రివర్గంలో దాదాపు 10 మంది కొత్త వారికి అవకాశం లభించవచ్చని బీజేపీకి చెందిన ఒక సీనియర్ నాయకుడు తెలిపారు. అంతేకాకుండా, ప్రస్తుత ఉన్న మంత్రుల్లో దాదాపు సగం మందిని మార్చే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం గుజరాత్ మంత్రివర్గంలో ముఖ్యమంత్రితో సహా మొత్తం 17 మంది మంత్రులు ఉన్నారు. వీరిలో ఎనిమిది మంది క్యాబినెట్ ర్యాంకు మంత్రులు కాగా, మిగిలిన వారు సహాయ మంత్రులుగా కొనసాగుతున్నారు.

# మోదీ ఒక కర్మయోగి.. ఆయన రెండు తరాలను నడుపుతున్నారు

- మొదటి పేజి తరువాయి

నరేంద్ర మోదీ, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ప్రధాని మోదీ కేవలం దేశాన్ని మాత్రమే కాకుండా, ఏకంగా రెండు తరాలను ముందుకు నడిపిస్తున్నారు. ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలతో దేశం తలెత్తుకునేలా చేశారు. భారత పతాకానికి ఉన్న పౌరుషంలాగే, ప్రపంచ పటంలో దేశ ప్రతిష్ఠను ఆయన నిలబెట్టారు" అని అన్నారు.కూటమి బలోపేతంపై కూడా పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. "మన కూటమి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తట్టుకుని నిలబడాలి. కనీసం 15 ఏళ్లకు తక్కువ కాకుండా బలంగా కొనసాగాలి" అని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక తరం భవిష్యత్తు కోసం ఆలోచించే గొప్ప నాయకుడని కీర్తించారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయకత్వంలో తామంతా సమష్టిగా పనిచేస్తామని, రాబోయే తరాల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి చేస్తామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# యుద్ధానికి ముందే సేనాని పారిపోయాడు

- మొదటి పేజి తరువాయి


ఈ నిర్ణయంపై బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్ ఘాటుగా స్పందించారు. "యుద్ధం ప్రారంభం కాకముందే సేనాని పారిపోయాడు. ఇక సైన్యం పరిస్థితి ఏంటి?" అంటూ ఆయన పీకేను ఉద్దేశించి ఎద్దేవా చేశారు.బీజేపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు పాట్నా చేరుకున్న అనురాగ్ ఠాకూర్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. పీకే నిర్ణయం, ఆయన పార్టీ భవిష్యత్తుపై తీవ్ర వ్యంగ్యాస్త్రాలు సంధించారు.అంతకుముందు రోజు, తాను ఎన్నికల బరిలో నిలబడటం లేదని ప్రశాంత్ కిషోర్ ఓ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. పార్టీ సంస్థాగత పనులపైనే పూర్తిగా దృష్టి సారించాలని జన్ సూరజ్ నిర్ణయించిందని, అందుకే తాను పోటీకి దూరంగా ఉంటున్నానని ఆయన తెలిపారు. ఇదే సమయంలో, బీహార్‌లో అధికార ఎన్డీయే ఓటమి ఖాయమని పీకే జోస్యం చెప్పారు. ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్ తిరిగి రాలేరని, ఆయన నేతృత్వంలోని జేడీయూ 25 సీట్లు గెలవడం కూడా కష్టమేనని అన్నారు. తమ పార్టీకి 150 సీట్ల కంటే తక్కువ వస్తే అది ఓటమి కిందే లెక్క అని ఆయన పేర్కొన్నారు.పీకే నిర్ణయంపై బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా కూడా విమర్శలు గుప్పించారు. "ప్రశాంత్ కిషోర్ ఒక తెలివైన వ్యాపారవేత్త, ఎన్నికల ప్రచారకర్త. క్షేత్రస్థాయిలో పరిస్థితి అనుకూలంగా లేదని ఆయనకు అర్థమైంది. ఈ ఎన్నికల్లో ఓడిపోతే భవిష్యత్తులో తన వ్యాపారానికి గిరాకీ ఉండదనే భయంతోనే పోటీ నుంచి తప్పుకున్నారు" అని పూనావాలా ఆరోపించారు. ఇదే సందర్భంలో, బీజేపీ ప్రకటించిన 101 మంది అభ్యర్థుల్లో ఒక్క ముస్లిం కూడా లేకపోవడంపై అడిగిన ప్రశ్నకు అనురాగ్ ఠాకూర్ బదులిచ్చారు. "మేము గెలుపు గుర్రాలకే టికెట్లు ఇస్తాం. మతం, కులం ఆధారంగా ప్రజలకు సౌకర్యాలు కల్పించం. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్‌కే మా ప్రాధాన్యత" అని ఆయన వివరించారు.కాగా, బీహార్‌లోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 6, 11 తేదీల్లో పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు.

# నవంబర్ 14న కోర్టుకు రండి..

- మొదటి పేజి తరువాయి

నలుగురూ నవంబర్ 14న కోర్టు ఎదుట వ్యక్తిగతంగా హాజరు కావాలని స్పష్టం చేసింది. ఆ రోజు కోర్టుకు వచ్చి పర్సనల్ బాండ్ సమర్పించాలని ఆదేశించింది.వివరాల్లోకి వెళితే, ఫిల్మ్‌నగర్‌లోని దక్కన్ కిచెన్ హోటల్‌ను కోర్టు ఆదేశాలను ధిక్కరించి కూల్చివేశారనే ఆరోపణలపై దగ్గుబాటి వెంకటేశ్, రానా, సురేశ్ బాబు, అభిరామ్‌లపై కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి గురువారం నాంపల్లి కోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణ సందర్భంగా న్యాయస్థానం పై విధంగా ఆదేశాలు ఇచ్చింది.గతంలో ఇచ్చిన కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ ఈ కూల్చివేత జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నమోదైన కేసు విచారణలో భాగంగా దగ్గుబాటి కుటుంబ సభ్యులు కోర్టుకు హాజరు కావడం తప్పనిసరి అని న్యాయస్థానం పేర్కొంది.





పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

## రాజధిరాజ అలంకరణలో గజవహనంపై

# తిరుమాడ వీధుల్లో ఊరేగిన శ్రీవారు

### తిరుప్పావడ సేవలో ఎమ్మెల్యే బండారు పాల్గొని స్వామివారి దివ్యదర్శనం పొందారు





ఆత్రేయపురం, పెన్‌పవర్, అక్టోబర్ 16: కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ఏడవ రోజు అంగరంగ వైభవంగా కొనసాగాయి. వేకువజామున ఆలయంలో అర్చకులు విశిష్ట పూజా కార్యక్రమాలను ఆధ్యాత్మిక వైభవంగా నిర్వహించారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ కళల ప్రదర్శనలు, సంగీత కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆలయ వేద పండితులు ఖండవెల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యుల ఆధ్వర్యంలో విష్వక్సేన పూజతో కార్యక్రమాలు ప్రారంభమై, అనంతరం పుణ్యాహవచనము, అష్టకళశారాధన, స్నపనము, లక్ష తులసి పూజలు ఘనంగా జరిగాయి.ప్రతి గురువారం తిరుమలలో నిర్వహించే తిరుప్పావడ సేవను వాడపల్లి ఆలయంలోనూ అదే భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొని స్వామివారి ఆశీర్వచనాలు పొందారు.

ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ వాడపల్లి ఆలయం ఇప్పుడు కోనసీమ తిరుమలగా మారింది. ఇక్కడ జరిగే బ్రహ్మోత్సవాలు భక్తి, ఆధ్యాత్మికత, వైభవం మేళవింపుగా సాగుతున్నాయి. ఆలయ అభివృద్ధికి నేను నిరంతర కృషి చేస్తాను," అని తెలిపారు.మధ్యాహ్నం ప్రధాన హోమములు, దిగ్దేవతా బలిహరణ, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు ఆధ్యాత్మికత నిండిన వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఏడవ రోజు బ్రహ్మోత్సవ పూజా కార్యక్రమానికి ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు దంపతులు భక్తిశ్రద్ధలతో సేవలందించారు.సాయంత్రం వాహనసేవల్లో భాగంగా, స్వామివారు రాజాధిరాజ అలంకరణలో గజవాహనంపై తిరుమాడ వీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగారు. ఈ సందర్భంలో డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు గజవాహనాన్ని మోసి సేవ చేసారు.వాడపల్లి వీధులన్నీ భక్తుల నినాదాలతో మారుమ్రోగాయి. "గోవిందా గోవిందా%ా%" అనే శబ్దాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మికోత్సాహంతో నిండిపోయింది. స్వామివారి దివ్యదర్శనం కోసం దూరదూరాల నుండి విచ్చేసిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.సాయంత్రం వాడపల్లి తిరుమలలో జరిగిన దివ్య గజవాహన సేవ భక్తి తరంగాలను అలరిస్తూ, భగవంతుని వైభవాన్ని సాక్షాత్కరించినట్టుగా ప్రతి ఒక్కరినీ పరవశింపజేసింది.భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ సూపరింటెండెంట్ పులపర్తి రాంబాబు, రాపాక శ్రీనివాస్ తెలిపారు.





# అధికారులు వ్యాపారస్తులకు సహకరించాలి





- టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్

**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 16:** ప్రస్తుతం ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో అధికారులంతా వ్యాపారస్తులకు సహకరించి తగ్గిన జీఎస్టీ పై అవగాహన కల్పించాలని టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అన్నారు. గురువారం రవాణా శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ– సూపర్ సేవింగ్ కార్యక్రమాన్ని జగ్గంపేట మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మోటార్ సైకిల్, ఆటోలతో అవగాహన ర్యాలీ ప్రారంభించారు. అనంతరం కాకినాడ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కాశీ విశ్వేశ్వర రావు అధ్యక్షతన జరిగిన సభలో నవీన్ ప్రసంగించారు. దేశ ప్రజలందరికీ ఉపయోగపడేలా తీసుకొచ్చిన జీఎస్టీ 2.0 వల్ల ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని దీనిపై అందరూ ప్రచారం నిర్వహించాలని అన్నారు. రవాణా, లాజిస్టిక్ రంగానికి కూటమి ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని వాహనాల కొనుగోలు, నిర్వహణ ఖర్చు తగ్గిందని, సులభమైన పన్ను వేగవంతమైన రవాణాకు ఈ జీఎస్టీ 2.0 ఉపయోగపడుతుందని దీనివల్ల శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ ఏర్పడుతుందని అన్నారు. అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కాశీ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ సరుకు రవాణాకు గతంలో 28% జిఎస్టి ఉంటే ఇప్పుడు 18 శాతానికి తగ్గించారని, బస్సులు మినీ బస్సులు గతంలో 28% ఉంటే ఇప్పుడు 18 శాతానికి తగ్గించారని రైలు మల్టీ మోడల్ రవాణాకు గతంలో 12 శాతం జీఎస్టీ ఉంటే ఇప్పుడు ఐదు శాతానికి తగ్గించారన్నారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, ఎంపీపీ తోట రవి, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, మారిశెట్టి రాధా, పాలకుర్తి సురేష్, రేఖ బుల్లి రాజు, బోండా రాజేష్ పీలా మహేష్, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు దుర్గారావు, రాజా, జగ్గంపేట లోగల ఐదు ఆటో యూనియన్ అధ్యక్షులు గుంపాన దొరబాబు, వట్టిపల్లి దుర్గాప్రసాద్, రాయుడు వెంకటరమణ, కేదాసు రాజు, మంజేటి సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు చీకట్ల నాగరాజు, బి సూరిబాబు పాల్గొన్నారు.

## మామిడి, జీడిమామిడి పంటలపై రైతులకు శిక్షణా

- ప్రభుత్వ రాయితీలపై రైతులకు వివరించిన ఉద్యాన శాఖ అధికారి దివ్యశ్రీ
- చీడపీడల నివారణకు సరైన మందులు వాడాలని సూచన





**ప్రత్తిపాడు, పెన్ పవర్, అక్టోబరు 16:** ప్రత్తిపాడు మండలంలోని పాండవులపాలెం, బవురువాక గ్రామాల్లో గ్రామ సచివాలయాల వద్ద మామిడి, జీడి మామిడి పంటలలో సమగ్ర సస్యరక్షణ మరియు మేలైన ఎరువుల యాజమాన్య పద్ధతులు అంశంపై రైతు శిక్షణా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఏరువాక కేంద్రం సహకారంతో చేపట్టారు. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా. చల్లా వెంకట నరసింహారావు రైతులకు పంటలలో చీడపీడల నివారణకు అనుసరించవలసిన పద్ధతులు, సరైన మందుల మోతాదులు, కాలానుసార ఎరువుల యాజమాన్యం గురించి సవివరంగా వివరించారు.
మామిడిలో చీడపీడల నియంత్రణకు వేపనూనె, ఇమిడా క్లోప్రిడ్, లామడా సైహలోత్రిన్, పిప్రోనిల్, మాంకోజెబ్ వంటి మందులను సరైన మోతాదులో పిచికారి చేయడం ద్వారా పంట ఉత్పత్తి మెరుగుపడుతుందని తెలిపారు.
జీడిమామిడి పంటలో కొత్త చిగురుల దశ నుండి పూత దశ వరకు వివిధ రకాల మందులు ఉపయోగించాల్సిన విధానాన్ని కూడా వివరించారు. అదే విధంగా, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి జీవ ఎరువులు (బయోఫర్టిలైజర్లు) అయిన ఫాస్ఫరస్ సొల్యూబులైజింగ్ బ్యాక్టీరియా (పి ఎస్ బి), ఆజటోబ్యాక్టర్, ఆజోస్పైరిల్లమ్ వాడటం ద్వారా పంటలు సుస్థిరంగా, నేల సారవంతంగా మారుతాయని చెప్పారు. ఉద్యాన అధికారి కె. దివ్యశ్రీ మాట్లాడుతూ ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను వివరించారు. బిందు సేద్య పద్ధతిలో ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీ అందిస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం అధికారులు క్షేత్ర స్థాయిలో తోటలను సందర్శించి రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాండవులపాలెం సర్పంచ్ గుమ్మడి రామలక్ష్మి, ఉప సర్పంచ్ గెద్దం వెంకటరమణ, ఉద్యాన సహాయకులు చి. గణేష్, కె. బాలవీరాస్వామి, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు. రైతులు ఈ తరహా శిక్షణా కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని కోరారు.

## అధికార పార్టీ నాయకుల ఆశ్రయంలోనే కల్తీ మద్యం తయారీ: ముద్రగడ గిరిబాబు

- ప్రత్తిపాడులో నకిలీ మద్యం పై వైసీపీ ఆందోళన
- లయన్స్ క్లబ్ నుండి ఎక్సైజ్ శాఖ కార్యాలయం వరకు ర్యాలీ నిరసన






**ప్రత్తిపాడు, పెన్ పవర్, అక్టోబర్ 16 :** రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న నకిలీ మద్యం తయారీ, విక్రయాలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ప్రత్తిపాడులో ఘన నిరసన కార్యక్రమం జరిగింది. ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో గురువారం లయన్స్ క్లబ్ నుండి ఎక్స్చేంజ్ పోలీస్ స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ "ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటున్న ఈ నకిలీ మద్యం వ్యాపారం అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లోనే సాగుతోంది. కింద స్థాయి అధికారుల మౌన సహకారంతో ఈ వ్యాపారం విస్తరిస్తోంది. నిర్దోష ప్రజలు మరణిస్తుండగా పాలకులు మౌనం వహించడం దారుణం" అని తీవ్రంగా విమర్శించారు. "ప్రభుత్వం ప్రజల ప్రాణాల కంటే రాజకీయ ప్రయోజనాలను ముఖ్యంగా చూస్తోంది. మద్యం వ్యాపారాల వెనుక ఉన్న పెద్దలను బహిర్గతం చేయకపోతే ఈ పోరాటం కొనసాగుతుందని గిరిబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ పరిశీలకులు దాట్ల సూర్యనారాయణరాజు, నియోజకవర్గ పరిశీలకులు ఒమ్మి రఘురాం, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణరాజు, మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మి శివకుమారి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి జమిల్, జిల్లా ఉపాధ్యక్షులు బెహరా దొరబాబు, రాష్ట్ర మహిళా కార్యదర్శి బెహరా రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో మోడల్ ప్రైమరీ స్కూల్ ను తనిఖీ చేసిన ఎంఈఓ....





**అడ్డతీగల ,పెన్ పవర్, అక్టోబర్ 16:** గురువారం మండలంలోని మోడల్ ప్రైమరీ స్కూలులను ఎంఈఓ పి. శ్రీనివాసరావు పరిశీలించారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు హాజరు 100% నమోదు చేయాలని, విద్యార్థులు అందరికీ రాయడం,చదవడం తప్పనిసరిగా నేర్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. టి.ఎ.ఆర్.ఎల్ విధానం ద్వారా తెలుగు మరియు గణితంలో నైపుణ్య అభివృద్ధి చేయాలని,ఎంఈఓ తెలియజేశారు. మధ్యాహ్నం భోజనం మెనూ పరిశీలించారు మెనూ సక్రమముగా అమలు చేయాలని, పరిసరాలు శుభ్రముగా ఉంచాలని సూచనలు తెలియజేశారు. బయోమెట్రిక్ అటెండెన్స్ 100% పూర్తి చేయాలని అలాగే ఎఫ్.ఏ మార్కులను ఆన్లైన్లో నమోదు చేయాలని ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి. సత్యనారాయణ, ఉపాధ్యాయులు కే. చిన్నారావు, సి.హెచ్ వెంకటేశ్వర్లు, సి. ఆర్. పి. రమణ పాల్గొన్నారు.

## నకిలీ మద్యాన్ని గుర్తించే యాప్ ను ఏర్పాటుచేసిన ఏపీ ఎక్సైజ్ శాఖ...

- ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్
- వివరాలను వెల్లడించిన చింతూరు డివిజన్ ఎక్సైజ్ విజయలక్ష్మి



**ఎటపాక,పెన్ పవర్,అక్టోబర్ 16:** ఏపీ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నకిలీ మద్యం గుర్తించడం ఎలా అనే విధానాన్ని ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ఏర్పాటు చేసింది, ఈ యాప్ ద్వారా ప్రజలు మద్యం బాటిల్ పై ఉన్న క్యూఆర్ కోడ్ను స్కాన్ చేయడం వలన మద్యం బాటిల్ ఎక్కడ తయారైంది, మద్యం బాటిల్ యొక్క ధర ఎంత, మద్యం బాటిల్ నకిలీ మద్యం లేక ప్రభుత్వ ఆదేశాలతో తయారుచేసిన మద్యమ అనేది తెలుస్తుంది అనే విషయాన్ని మద్యం ప్రియులకు తెలియజేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకొని వచ్చింది, ఈ యాప్ లో ప్లే స్టోర్ లో ఏపీ ఎక్సైజ్ యాప్ అని డౌన్లోడ్ చేసుకొని, క్యూఆర్ కోడ్ ఉన్న మందు సీసా పై స్కాన్ చేస్తే మద్యానికి సంబంధించిన పూర్తి వివరాలు వచ్చినట్లయితే ఆ మద్యం ప్రభుత్వ ఆదేశాలతో తయారుచేసిన మద్యంగా భావించవచ్చని, క్యూఆర్ కోడ్ను స్కాన్ చేస్తే ఎర్రని చూపిస్తే ఆ మద్యం నకిలీ మద్యం గా పరిగణలోకి వస్తుందని అట్టి మద్యంపై సంబంధిత ఎక్సైజ్ శాఖ వారికి సమాచారం అందించిన వెంటనే వారు స్పందించి ఏ మద్యం దుకాణం నుంచి ఈ మద్య క్రయవిక్రయాలు జరుపుతున్నారు ఆ షాపుపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ వారు ఒక టోల్ ఫ్రీ నెంబర్ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని 14405 ఆ నెంబర్కు కాల్ చేసి సమాచారాన్ని మద్యం అమ్మిన షాపుపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని సమాచారం ఇచ్చిన వారి వివరాలను ప్రభుత్వం గోప్యంగా ఉంచుతుందని ,చింతూరు డివిజన్ ఎక్సైజ్ సీఐ విజయలక్ష్మి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు..


## నేడే విద్యుత్ అంతరాయం...

- విద్యుత్ అంతరాయానికి ప్రజల సహకరించాలి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి వెంకట రమణ



**ఎటపాక ,పెన్ పవర్,అక్టోబర్ 16:** ఎటపాక విద్యుత్ సబ్ స్టేషన్ రాజుపేట పీడర్ కు సంబంధించిన లెవన్ కేవీ విద్యుత్ లైన్ లో ఉన్న చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఎటపాక, రాజుపేట,మేడువాయి బుజ్జిగొప్ప,గంగవరం, చెన్నంపేట, చింతలగూడెం, సీతంపేట, గుండువారిగూడెం, పిచ్చుకలపాడు, చదలవాడ గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అంతరాయానికి సహకరించగలరని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి వెంకట రమణ రంపచోడవరం వారు ప్రకటనలో తెలిపారు.

## ప్రైవేటు వ్యక్తుల లాభాల కోసమే మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ : ముద్రగడ గిరిబాబు





- ప్రత్తిపాడులో వైసీపీ సంతకాల సేకరణ ప్రారంభం
- ప్రైవేటీకరణ అడ్డుకట్ట ఆగే వరకు వైసీపీ ప్రజా పోరాటం ఆగదన్న వైసిపి నేతలు

**ప్రత్తిపాడు, పెన్ పవర్, అక్టోబరు 16:** రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్యమంకు ప్రత్తిపాడులో ఘన ఆరంభం లభించింది. ప్రత్తిపాడు వైసీపీ సమన్వయకర్త ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో గురువారం స్థానిక లయన్స్ క్లబ్ ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది. వైసీపీ కార్యకర్తలు, విద్యార్థులు, వైద్య సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ, "పేదలకు అందుబాటులో ఉన్న వైద్య విద్యను ప్రైవేటీకరణ పేరిట వ్యాపారంగా మార్చడం ప్రజాహితానికి విరుద్ధం. వైసీపీ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడటానికి తలపెట్టిన ఈ ఉద్యమం చారిత్రాత్మకం" అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ పరిశీలకులు దాట్ల సూర్య నారాయణ రాజు, నియోజకవర్గ పరిశీలకులు ఒమ్మి రఘురాం, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణరాజు, మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మి శివకుమారి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి జమిల్, జిల్లా ఉపాధ్యక్షులు బెహరా దొరబాబు, రాష్ట్ర మహిళా కార్యదర్శి బెహరా రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్టీ ప్రతీ కుటుంబానికి మేలు

- వ్యాపారులు ధరల తగ్గుదల పట్టకను ఏర్పాటు చేయాలి
- ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ





**అంబాజీపేట, పెన్ పవర్, అక్టోబర్17:** జిఎస్టీ లో మార్పు లతో ప్రతీ కుటుంబానికి మేలు ఆర్థికంగామేలు జరిగేందుకు సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పథకాన్ని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిందని పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. స్థానిక బస్టాండు వద్ద రవాణా శాఖ ఆధ్వర్యంలో రవాణా, లాజిస్టిక్స్ రంగానికి సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమం గురువారం రవాణా శాఖాధికారి డి. శ్రీ నివాసరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్యాతిధిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఆర్ధిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వాహనాలు తోపాటు పలు రకాలపై జిఎస్టీని తగ్గించదిని అన్నారు. వ్యాపారులందరూ ప్రతీ షాపులలో జిఎస్టీ ఎంత తగ్గుదల వచ్చిందని ధరల పటగట్టిక బోర్డు లను ఏర్పాటు చేయాలన్నారు. వాణిజ్య శాఖ అసిస్టెంట్ కమిషనర్ బి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం వైద్యరంగంపై జిఎస్టీ తగ్గుదల చేయడంతో మందుల ధరలపై పన్నులు తగ్గాయని ఇతర వస్తువులపై ఎంత ఎంత జిఎత తగ్గిందో ప్రజలకు అవగాహన. కల్పించారు.

ఆర్టీవో మాట్లాడుతూ వాహన వినియోగదారులకు జిఎస్టీ తగ్గడంతో వాహనల ధర తగ్గిందని వాహన అమ్మకాలు పెరిగాయని అన్నారు. ప్రజలకుసూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహనలో భాగంగా వాహానాలపై తగ్గిన జిఎస్ఠీ ని ప్రజలకు వివరించారు. అనంతరం కొత్త వాహానాల ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంబించారు. సొసైటీ డ్వాక్రా యానిమేటర్ లు సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్లే కార్డులతో ప్రదర్శన చేసారు. ఈ కార్యక్రమం లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ రవి కుమార్, సురేష్ కుమార్, అరిగెల బలరామమూర్తి, సొసైటీ అధ్యక్షులు అరిగెల సూరిబాబు, సర్పంచ్ లు పేరాబత్తుల దొరబాబు, జల్లి బాలరాజు, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కొర్లపాడి ఢిల్లీ, మైపాల తాతాజీ, కొర్లపాటి గోపి, రవణం, రాము, పెదపూడి శ్రీ నివాసరావు, పత్తి దత్తుడు, దొమ్మేటి సాయికృష్ణ, పేరాబత్తుల సుబ్బరాజు, మంద రాజేష్, కత్తుల బాబులు, మేడిది శ్రీ ను, నాగవరపు అన్నవరం తదితర లు పాల్గొన్నారు.

# కుమ్మరి శాలివాహన





**పెన్ పవర్, అక్టోబర్ 16** రాష్ట్ర ప్రభుత్వం బిసిల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఆర్థికసామాజిక వెనుకబాటు తొలగించే పథకాలు అమలు చేస్తామని కుమ్మరి శాలివాహన సంక్షేమ అభివృద్ధి రాష్ట్ర చైర్మన్ పేరేపి ఈశ్వర్ అన్నారు. మాచవరం కుమ్మరి శాలివాహన సంఘ భవనం నందు గురువారం శాలివాహనను కలిసి వారి ఆర్థిక స్థితిగతులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్నివిధాల కుమ్మరి శాలివాహనలకు అండగా ఉండి ఆర్థిక పురోగతికి కృషిచేస్తుందని అన్నారు. అంతకుముందు

గంగలకుర్రు గ్రామంలో కుండలు తయారు చేసే శాలివాహనులు దగ్గరకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. కుమ్మరిల వృత్తి కుండలు తయారు చేయుటకు మట్టి చాలా ఇబ్బందిగా ఉంటుందని చైర్మన్ కు శాలివాహన సంఘ నాయకులు తెలిపినారు. కుమ్మర్లకు మట్టి తీసుకునే విధంగా భూములు కల్పించాలని కోరారు. సమస్యలను ప్రభుత్వం దృష్టి కి తీసుకుని వెళాతాని అన్నారు. అనంతరం చైర్మన్ ను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోనసీమ శాలివాహన డైరెక్టర్ మాచవరపు విజయ్ కుమార్ , అధికార ప్రతినిధి ఆదుర్తి నారాయణమూర్తి , యూత్ నాయకులు పాలకొల్లు వెంకటరమణ, చిరుతపూడి వెంకటేశ్వరరావు, చిరుతపూడి దుర్గారావు, వ్యవస్థాపక కమిటీ సభ్యులు మానేపల్లి రామకృష్ణ, కాపవరపు శేషగిరి వెల్ల త్రిమూర్తులు, కొడమంచిలి సూరిబాబు ర్యాలీ రామకృష్ణ, మానేపల్లి నాగరాజు చిరుత పూడి హేమలత, సంఘ నాయకులు పాల్గొన్నారు.

## మామిడివారి వివాహావేడుకలోమాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి


- మాజీ శాసనసభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి





**వి.ఆర్.పురం పెన్.పవర్.అక్టోబర్.16:** మామిడి వారి వివాహా వేడుకలో రంపచోడవరం నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి,వై.సి.పి.మండలనాయకులు గురువారం మండలంలోని రేఖపల్లి గ్రామంలో స్వర్గీయ సీనియర్ నాయకులు మామిడి రమణ మనవరాలు వివాహా వేడుకకువచ్చి అక్షింతలువేసి నూతన వధువు,ఆశీర్వదిం చారు.ఈకార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు,చింతూరు మండలపార్టీ అధ్యక్షులు రామలింగారెడ్డి,చింతూరు జడ్పి.టి.సి, మురళి, కోట్ల కృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ( బాలు)జిల్లా బీ.సీ ప్రెసిడెంట్ దాసు,రాష్ట్ర ఎస్సీ సెల్ మాచర్ల గంగులు, వైస్,ఎం.పి.పి, ముత్యాల గౌతమ్ భవాని, ఎం.పి.టి.సి, బంధం విజయలక్ష్మి, జిల్లా ఆర్టీఐవిభాగం బొడ్డు సత్యనా రాయణ, జిల్లా రైతు విభాగ ప్రెసిడెంట్ నోముల కొండల రావు,మండల సీనియర్ నాయకులుకాపారపుఉమా మహేశ్వర రావు,మండల కమిటీ నరేష్,కాంతారావు,పెట్టా రాజు,కృష్ణార్జునరావు,జయరాజు,చిన్న రాజారావు,భరత మూర్తి,గంగాధర్ రావు,బత్తుల వెంకటేశ్, వెంకన్న,తదిత రులు పాల్గొన్నారు.

## పెట్రోలియం,సహజవాయువు స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్



**ఏలూరు అక్టోబర్ 16 పెన్ పవర్ :** పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశం బుధవారం ఢిల్లీలో పార్లమెంట్ హౌస్ లోని కమిటీ హాల్లో జరిగింది. ఈ సమావేశానికి స్థాయీ సంఘం సభ్యుడిగా ఉన్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హాజరయ్యారు. సమావేశంలో కమిటీ చైర్మన్ తత్కరే సునీల్ దత్తాత్రే, పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రిత్వ శాఖ అధికారులు, పెట్రోలియం రంగంలోని పబ్లిక్ సెక్టార్ యూనిట్ల పి ఎస్ యు ప్రతినిధులు ఇతర అధికారులు పాల్గొని, పలు అంశాలపై చర్చించారు.

## తర్లంపూడిలో మేలైన వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన

బి.ఎల్.బి తెగులుపై జాగ్రత్తలు సూచించిన వ్యవసాయ అధికారి వి.అశోక్



**కాజులూరు, పెన్ పవర్, అక్టోబర్ 16:** కాజులూరు మండలంలోని తర్లంపూడి గ్రామంలో మేలైన వ్యవసాయ పద్ధతులు–పొలంబడి కార్యక్రమంను మండల వ్యవసాయ అధికారి వి. అశోక్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమం విత్తనం నుండి కోత వరకు 14 వారాల పాటు క్రమం తప్పకుండా కొనసాగుతుందని తెలిపారు.వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులు మేలైన వ్యవసాయ పద్ధతులు అలవర్చు కోవడంతో పాటు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయడం నేర్చుకుంటారని పేర్కొన్నారు.ఈ రోజు పదో వారంలో భాగంగా, వరిలో వచ్చే బ్యాక్టీరియా ఎండాకు తెగులు (బి ఎల్ బి) వ్యాప్తి పరిస్థితులు, లక్షణాలు మరియు నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఎడతెరిపి లేని వర్షాలు, అధిక వాతావరణ తేమ, అధిక యూరియా వాడకం వంటి పరిస్థితుల్లో ఈ తెగులు ఎక్కువగా వ్యాపిస్తుందని తెలిపారు.తెగులు నివారణ చర్యలుగా ౧ విత్తన శుద్ధి కోసం సూడోమోనాస్ 10 గ్రాములు ను ప్రతి కేజీ విత్తనానికి కలపాలని,స్టెప్టోమైసిన్ సల్ఫేట్ ం టెట్రాసైక్లిన్ హైడ్రోక్లోరైడ్ (ప్లాంటోమైసిన్) ను ప్రతి లీటర్ నీటికి రెండు గ్రాములు చొప్పున కలిపి పిచికారీ చేయాలని సూచించారు.అలాగే రైతులు వరిలో పాటించాల్సిన నీటి యాజమాన్య పద్ధతులను కూడా విపులంగా వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాస్, ప్రశాంత్, వ్యవసాయ సహాయకుడు ప్రసాద్, ఎంపీటీసీ గొల్లపల్లి సింహాద్రి, మాజీ సర్పంచ్ వీరబోయిన వెంకట్రావు, రైతులు జక్కయ్య తాతారావు, కోడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి ఇష్టంగా చదవడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు

జిల్లా జూనియర్ కళాశాల ఇనస్పెక్షన్ అధికారి వనుము సోమశేఖరరావు



**అంబాజీపేట, పెన్ పవర్, అక్టోబర్17:** ప్రతీ విద్యార్థి కష్టపడి ఇష్టంగా చదవడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చునని అధ్యాపకులు చెప్పే సబ్జెక్టుల పట్ల క్రమశిక్షణతో కూడి విద్యను నేర్చుకోవడం వల్ల భవిష్యత్ బంగారుబాట అవుతుందని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా జూనియర్ కళాశాల ఇనస్పెక్షన్ అధికారి వనుము సోమశేఖరరావు అన్నారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో నిర్వహిస్తున్న హైస్కూల్ ప్లస్ బాలికల జూనియర్ కళాశాలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సోమశేఖరరావు మాట్లాడుతూ సబ్జెక్టుల పట్ల కష్టపడి ఇష్టంగా చదవడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చన్నారు. అధ్యాపకులు చెప్పే అంశాలను విద్యార్థులు ఆకలింపు చేసుకుని శ్రద్ధగా చదువుకోవాలన్నారు. అనంతరం సోమశేఖరరావును ఎంఈఓ మోకా ప్రకాష్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కడలి సాయిరామ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొక్కలు పెంచి ప్రకృతిని కాపాడుదాం



**సీతానగరం, పెన్ పవర్, అక్టోబర్ 16:** ఇండోఫిల్ ఇండస్ట్రీస్ ద్వారా కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా మొక్కలను నాటారు. సీతానగరం మండలంలో రఘుదేవపురం గ్రామ పంచాయితీ పరిధిలో గల పీఎం శ్రీ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానఉపాధ్యాయురాలు శ్యామల దేవి ఆధ్వర్యంలో ఇండోఫిల్ కంపెనీ గోదావరి రీజినల్ మేనేజర్ కె వి శేషరెడ్డి ,రీజినల్ డిమాండ్ జనరేషన్ మేనేజర్ పి వెంకట సాయి ముఖ్య అతిథులుగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ శేషారెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఉభయ గోదావరి జిల్లాలో వ్యాప్తంగా 500 మొక్కలను నాటడం జరిగింది అని అన్నారు. అలాగే భారతదేశం మొత్తం మీద వివిధ రాష్ట్రాలు, జిల్లాలు, మండలాలలో నేటి వరకూ 50వేల మొక్కలను నాటడం జరిగింది అని అన్నారు. కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతలో భాగంగా ప్రజలకు ఉపయోగకరమైన పనులను చేయడం వలన మన దేశం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సేల్స్ అధికారి ఆఫీస్ ఖాన్, తొర్రిగెడ్డ చైర్మెన్ వేగి శ్రీనివాస్, కాంద్రు శ్రీనివాసరావు, కాంద్రు కాశి విశ్వనాథ%శీ%, జి త్రిమూర్తులు, సొసైటీ అధ్యక్షుడు కవల గంగాధరరావు, దాసరి రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలోని గోదావరి ఘాట్లను పరిశీలించిన ఆర్డీవో కృష్ణ నాయక్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్,16**
కార్తీక మాసం పుణ్య స్నానాలు ప్రారంభం కానున్న దృష్ట్యా రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలోని అన్ని ఘాట్లలో భక్తుల సౌకర్యాలు, సురక్షతలను పరిశీలించడానికి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు సమన్వయ శాఖల అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించామని రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్ కృష్ణ నాయక్ తెలియ చేశారు.

గురువారం నగరంలోని, రూరల్ పరిధిలోనీ పలు ఘాట్ల ను ఆర్డీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ, భక్తులు సురక్షితంగా, క్రమపద్ధతిలో స్నానాలు చేసేలా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకి సూచనలు చేశామన్నారు. భక్తులు అధికారుల సూచనలు, హెచ్చరికలు మేరకు తగిన రీతిలో సహకరించాలనీ కోరారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లు, బోట్ల ఏర్పాటు, ఆర్.ఎమ్.సీ , పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో వ్యర్థాల శుభ్రత, దుస్తులు మార్చుకునే గదులు, మరుగుదొడ్ల సౌకర్యాలు ఏర్పాటుచేశామన్నారు.

# "స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్"లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి - కలెక్టర్ షణ్మోహన్

## ఈ నెల 18న 'క్లీన్ ఎయిర్' థీమ్‌తో పరిశుభ్రత దినం నిర్వహణకు ఆదేశాలు

**కాకినాడ, అక్టోబర్ 16 ,పెన్ పవర్:**ప్రతి నెలా మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని పరిశుభ్రత దినంగా పాటించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదేశించారు.ఈ నెల మూడవ శనివారం అయిన అక్టోబర్ 18న 'క్లీన్ ఎయిర్ (శుభ్రమైన గాలి)' అనే థీమ్‌తో కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. పౌరులకు వాయు కాలుష్యం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తమ తమ కార్యాలయాలలో జరిగే పరిశుభ్రత కార్యక్రమాల్లో తప్పక పాల్గొనాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ప్రజలకు సూచించిన ముఖ్యాంశాలు:వాయు కాలుష్యం,సంబంధిత ఆరోగ్య సమస్యలను తగ్గించడంపై దృష్టి పెట్టాలి.

ప్రజా రవాణాను ప్రోత్సహించి, వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించాలి. చెట్లు నాటడం, సైక్లింగ్, నడక వంటి ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలు అలవాటు చేసుకోవాలి.రూఫ్‌టాప్ సోలార్ వంటి పునరుత్పాదక ఇంధన వనరులు వినియోగాన్ని పెంచాలి.పరి శ్రమలు శుభ్రమైన పారిశ్రామిక పద్ధతులు అవలంబించాలి.వాయు నాణ్యత మెరుగు పర్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి."ప్రతి పౌరుడు ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలం బించి, పరిశుభ్రమైన వాతావర ణం కోసం తన వంతు కృషి చేయాలి," అని కలెక్టర్ షణ్మోహన్ సగిలి పిలుపునిచ్చారు.




# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యులు, సిబ్బంది జవాబుదారీ తనంతో ఉండాలి





- జిజిహెచ్ లో అందుబాటులోకి అంకాలజీ వైద్య సేవలు
- కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్,16:**ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా వైద్యాధికారులు, సిబ్బంది పరస్పర సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. గురువారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, మౌలిక వసతులు, వైద్య పరికరాల స్థితి, సిబ్బంది భర్తీ, నిర్మాణ పనుల పురోగతి తదితర అంశాలపై సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, ఆసుపత్రి పరిశు భ్రత, వ్యర్థాల నిర్వహణ, తాగునీటి సదుపాయాలు, రోగుల వేచి ఉండే సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లపై దృష్టి సారించాలన్నారు. జిజిహెచ్‌లో క్యాన్సర్ అనుబంధ వైద్య సేవలు అంకాలజీ విభాగం ద్వారా రోగులకు వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని కీర్తి చేకూరి తెలిపారు. జిజిహెచ్‌లో మొత్తం 484 పోస్టులు మంజూరై, 326 పోస్టులు భర్తీ కాగా, 158 పోస్టులు ఖాళీగా ఉన్నాయని అధికారులు తెలిపారు. ఖాళీగా ఉన్న పారామెడికల్ సిబ్బంది, టెక్నీషియన్ పోస్టులను నవంబర్ మొదటి వారంలో నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని కలెక్టర్ సూచించారు. పూర్తయిన ఎంసిహెచ్, కంటి, మైక్రో బయాలజీ విభాగాల భవన విస్తరణలలో నాణ్యమైన సేవలు అందించాలన్నారు. 50 పడకలతో నిర్మాణంలో ఉన్న క్రిటికల్ కేర్ బ్లాక్ పనులు 75 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులు అక్టోబర్ చివరి నాటికి పూర్తి చేసి అవసరమైన వైద్య పరికరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మార్చురీ విభాగంలో ఫ్రీజర్లు లేక ఇబ్బందులు ఎదురవుతున్నందున తక్షణ చర్యలు తీసుకోవాలని, టాయిలెట్లు నిర్మించాలని కలెక్టర్ సూచించారు.పీడియాట్రిక్స్ విభాగంలోని ఎస్.ఎన్.సీ.యూ లో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లను నియమించాలని, పల్మనాల జిస్టును జిజిహెచ్‌కి డిప్యూట్ చేయాలని డీఎంహెచ్‌ఓకి సూచించారు. డెర్మటాలజీ పీజీ స్పెషలిస్టు నియామకం చేయాలని ఆదేశించారు. బ్లడ్ బ్యాంకు లో రక్త నిల్వలు సమృద్ధిగా ఉండేలా విరివిగా రక్తదాన శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ఇన్‌పేషెంట్ రోగులకు అందించిన చికిత్స వివరాలను ఎప్పటి కప్పుడు ఎన్టీఆర్ వైద్య సేవా పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు. లభించే ప్రోత్సాహక నిధుల వల్ల ఆసుపత్రి అభివృద్ధి పనులకు వినియోగించవచ్చునన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవల పై ప్రభుత్వం ఐ.వి.ఆర్.ఎస్ లో ప్రజల అభిప్రాయాల నేపథ్యంలో సేవల నాణ్యతను మెరుగుపరచేందుకు వైద్యాధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డా బి. సౌభాగ్య లక్ష్మీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్..భాస్కర్ రెడ్డి, వివిధ వైద్య విభాగాల హెచ్‌ఓడీలు, వైద్యులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పన్నులు భారం తగ్గించి ప్రజలకు చేరువుగా సూపర్ జీఎస్టీ సంస్కరణలు

తెలుగుదేశం రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి రామ్ కిరణ్ గోరంట్ల





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 16:**కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పన్నుల అధిక భారం తగ్గించి ప్రజలకు మరింత చేరువుగా జీఎస్టీ సంస్కరణలు 2.0 ఉన్నాయని రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్ పేర్కొన్నారు. రూరల్ మండలం, శాటిలైట్ సిటీ గ్రామంలో ఆటో యూనియన్ లతో ఆర్ టి ఓ రామనారాయణ ఆధ్వర్యంలో గురువారం జరిగిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామ్ కిరణ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డా"రవి రాం కిరణ్ మాట్లాడుతూ ,గతంలో రకరకాల పన్నులు ఉండేవని, దేశవ్యాప్త పన్ను సంస్కరణలలో భాగంగా ఒకే పన్ను జీఎస్టీ వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 పేద, మధ్యతరగతి వర్గాలతో పాటు రాష్ట్ర ఆర్థికవ్యవస్థ పెరుగుదలకు దోహదపడుతుందని పేర్కొన్నారు. స్వదేశీ ఉత్పత్తులు పెరిగినప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు.

ఏడాదికి ఒక కుటుంబానికి రూ.8,500లు ఆదా అవుతుందన్నారు. ప్రతీ వస్తువు ధరలు తగ్గి వినియోగదారులు లాభపడుతున్నారని తెలిపారు. ప్రతీ ఒక్కరూ జీఎస్టీ2.0పై అవగాహన పెంచుకోవాలనేదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్దేశ్యమని ఆయన వ్యాఖ్యానించారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ ఫలితాలు సామాన్యులకు చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ నాయకులు వినుకొండ సుబ్రమణ్యం ఎ ఎం సి చైర్మన్ మార్ని వాసుదేవ్, టీడీపీ రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు మత్సేటి ప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షులు నిచ్చిన కోళ్ల సత్తిబాబు ,ఎమ్మెస్సార్ శ్రీను, పితాని శ్రీనివాసరావు, పెంకే కోటేశ్వరరావు, చౌడాడ లాజర్, తనుబుద్ధి సుబ్బయ్య ,మజ్జి కనకారావు ,బుడంపత్తి రామకృష్ణ ,పెద్దాడ వెంకటకృష్ణ, పీతల రాంబాబు, వెంకటేష్, గుడిసిపూడి, నాగేంద్ర ,దుర్గారావు, కట్ట అన్నవరం, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన తెలుగు తమ్ముళ్లు...



**ఎటపాక ,పెన్ పవర్, అక్టోబర్ 16 :**ఎటపాక మండల పరిధిలోని నెల్లిపాక గ్రామంలో గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తెలుగు తమ్ముళ్ల బోల.నరసింహారావుకు అందజేశారు, వివరాల్లోకి వెళితే... ఇటీవల కాలంలో అనారోగ్యంతో ఆసుపత్రిలో బోలా. నరసింహారావు వైద్యం చేపించుకొనగా అట్టి వ్యక్తికి తన తహతను మించి ఎక్కువ మొత్తంలో నగదు ఖర్చవడంతో సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్న గా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం 52 వేల 248 రూపాయలను రంపచోడవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ల అభ్యర్థన నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు చేయడం జరిగిందని ఇట్టి చెక్కులు నెల్లిపాక గ్రామ కమిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రెడ్డి రామకృష్ణ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని తెలిపారు,ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు నల్లజాల శ్రీకాంత్, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, గ్రామ పార్టీ జనరల్ సెక్రెటరీ గోండెల. నరేష్, బూత్ కమిటీ ఇన్చార్జ్ ఎర్ర మహేష్, ఏలూరి రవీంద్రనాథ్ ఠాగూర్ మాగంటి సాయి తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్

- ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎంపీ సానా సతీష్
- పన్ను భారం తగ్గించిన కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే నానాజీ కృతజ్ఞతలు





**కాకినాడ రూరల్, అక్టోబర్ 16 పెన్ పవర్:**
కాకినాడ రూరల్ మండలంలోని సర్పవరం జంక్షన్ వద్ద రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్" కార్యక్రమంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ "ఇన్ని సంవత్సరాలుగా ఎవ్వరూ పన్ను రేట్లు తగ్గించలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి వస్తువుపై పన్ను భారాన్ని తగ్గించి ప్రజలకు ఊరట కల్పించింది," అని తెలిపారు.అదేవిధంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పన్ను సంస్కర ణలు ప్రజలకు మేలు చేసే దిశగా సాగుతున్నాయనిఅభినందించారు.
రవాణా రంగానికి ఎన్డీఏ ప్రభుత్వం అందించిన "సూపర్ గిఫ్ట్" ద్వారా వాహనాల నిర్వహణ వ్యయం తగ్గి, జీఎస్టీ ద్వారా పన్ను భారం తగ్గించ బడిందని తెలిపారు.రవాణా కార్మికులు ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందాలని సూచించారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో సర్పవరం జంక్షన్ నుండి నాగమల్లి తోట జంక్షన్ వరకు భారీ బైక్, ఆటో, మినీవాన్ ర్యాలీ నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో కూటమి రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, మహిళా శ్రేణులు, ఆటో డ్రైవర్లు, వేన్ డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జీఎస్టీ ఫలాలు ప్రతి ఒక్కరికి చేరాలి - వాసంశెట్టి సత్యం




**రామచంద్రపురం, అక్టోబర్ 16, పెన్ పవర్:**
ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ నూతన సంస్కరణల ఫలితాలు ప్రతి పౌరుడికి చేరేలా విస్తృత ప్రచారం కొనసాగుతున్నదని స్టేట్ జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ పి. సత్యనారాయణ మరియు కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం తెలిపారు. సూపర్ జీఎస్టీ%-%సూపర్ సేవింగ్స్ కార్యక్రమం లో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ఒక దేశం%-%ఒక పన్ను" నినాదంతో ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలు ప్రతి వర్గానికీ మేలు చేసేలా రూపొందించబడ్డాయి.గతంలో నాలుగు స్లాబ్‌లుగా ఉన్న జీఎస్టీని ఇప్పుడు రెండు స్లాబ్‌లకు పరిమితం చేసి, సామాన్య ప్రజలపై పన్ను భారాన్ని తగ్గించారు," అన్నారు.విద్య, వైద్యం రంగాలకు జీఎస్టీ నుంచి పూర్తిగా మినహాయింపు ఇచ్చిన ప్రభుత్వం, భవన నిర్మాణం, వ్యవసాయ యంత్రాలు, ఆక్వా పరికరాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు తదితర వస్తువులపై కూడా పన్ను తగ్గింపు ద్వారా ప్రజల భారం తక్కువ చేసింది అని వివరించారు.జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రజలకు లభించే ప్రయోజనాలు, ఆర్థిక పారదర్శకత, వ్యాపార సౌలభ్యం గురించి ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఉండవిల్లి శివ, ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు కంచుమర్తి బాబురావు, కడియాల రాఘవన్, మేడిశెట్టి శేషారావు, మేడిశెట్టి సూర్యనారా యణ, దొమ్మలపాటి విజయలక్ష్మి, వ్యాపార వర్గాల ప్రతినిధులు, ఆటో యూనియన్లు, డ్రైవర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# నేడు ఉద్యోగుల పీజీఆర్ఎస్ కార్యక్రమం నేడు - కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ, అక్టోబర్ 16 ,పెన్ పవర్:**ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన పీజీఆర్ఎస్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ) కార్యక్రమం ఈ నెల 17న (శుక్రవారం) కాకినాడ కలెక్టరేట్‌లోనిర్వహించబడనుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి నెలా మూడవ శుక్రవారం ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో, ఈ నెల 17వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు కాకినాడ కలెక్టరేట్‌లోని వివేకానంద హాల్‌లో ఉద్యోగుల అర్జీలు స్వీకరించను న్నట్లు కలెక్టర్ తెలిపారు. అధికారులందరూ మధ్యాహ్నం 3.45 నిమిషాలకు పీజీఆర్ఎస్ హాల్‌లో హాజరు కావాలని ఆయన ఆదేశించారు. ఉద్యోగులు తమ సేవా సంబంధిత సమస్యలు, పదోన్నతులు, బదిలీలు, పెండింగ్ బిల్లులు, లాభసాటి అంశాలు మొదలైన వాటిపై అర్జీలు సమర్పించుకోవచ్చని తెలిపారు.

కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ "ఉద్యోగుల సమస్యలు వేగంగా పరిష్కరించేందుకు పీజీఆర్ఎస్ వేదికను సద్వినియోగం చేసుకోవాలి. ఇది ఉద్యోగులకు అందుబాటులో ఉన్న సులభమైన పరిష్కార మార్గం," అని పేర్కొన్నారు.

# అడ్డతీగలలో జిల్లా పంచాయతీ అధికారి సుడిగాలి పర్యటన...






**అడ్డతీగల, పెన్ పవర్, అక్టోబర్16::** గురువారంఅడ్డతీగల గ్రామపంచాయతీ నందు వడ్రంగి వీధిని డి.పి.ఓ చంద్రశేఖర్ సందర్శించి చెత్త సేకరణ జరిగే తీరును ఆయనే నేరుగా, ప్రతి ఇంటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు.తడి చెత్త,పొడి చెత్త వేరువేరుగా క్లాప్ మిత్ర గంధించాలని తెలియజేశారు. అలాగే ప్రభుత్వం నుండి ప్రతినెల ఐవీఆర్ఎస్ కాల్స్ వస్తున్నాయని, కాల్స్ వచ్చినప్పుడు ఒకటి నొక్కి తమ అభిప్రాయాన్ని తెలియజేయాలనిసూచించారు . అలాగే గ్రామపంచాయతీ నుండి ఎంపిక కాబడి శిక్షణ పొందిన, సిఆర్పిలను ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా క్లాస్ మిత్రులకు ఇవ్వడం పై అవగాహన కల్పించాలని తెలియజేశారు. తదుపరి అడ్డతీగల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శిలకు ఈఎస్ఎల్ సిసి చార్జెస్ మరియు ఇంటి పన్ను వసూళ్లపై మరియు పారిశుధ్యం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కే. రాంబాబు అడ్డతీగల మండలం పరిధిలో గల అన్ని గ్రామపంచాయతీ కార్యదర్శులు మరియు అడ్డతీగల సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గోదావరి హారతి కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నాం-ఆర్డీఓ రాణి సుస్మిత



**కొవ్వూరు, పెన్ పవర్, అక్టోబర్ 16:**కొవ్వూరులో అక్టోబర్ 27వ తేదీన జరగనున్న గోదావరి హారతి కార్యక్రమం కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి రాణి సుస్మిత తెలిపారు. గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గోదావరి హారతి పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో జరిగే గోదావరి హారతి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. వీక్షకుల సౌకర్యార్థం సిట్టింగ్ ఏర్పాట్లు పెంచుతున్నామని తెలిపారు. మూడు పంట్లు ఏర్పాటు చేసి వేదికను విశాలంగా మార్చినట్లు వివరించారు. గతసారి తలెత్తిన లోపాలను పరిగణనలోకి తీసుకొని ఈసారి ప్రతిష్టాత్మకంగా, సజావుగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి ఉత్సవ మూర్తులను తీసుకువచ్చి సంప్రదాయం ప్రకారం గోదావరి తీరంలో హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆమె తెలియ చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, లోకకల్యాణం కోసం ఈ హారతి కార్యక్రమం అత్యంత ఆధ్యాత్మికంగా, ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపునేని చిన్ని, పిల్లలమర్రి మురళీకృష్ణ, దాస సాహిత్య ప్రాజెక్ట్ కోఆర్డినేటర్లు ఎన్.వి.శివరామకృష్ణ, కలగర శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ అధ్యాపక పోస్టుకు నోటిఫికేషన్...




**ఎటపాక, పెన్ పవర్, అక్టోబర్ 16:**అల్లూరి జిల్లా ఎటపాక మండల పరిధిలోని నెల్లిపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న జంతుశాస్త్ర అధ్యాపకుని పోస్ట్ కు కాంట్రాక్టు పద్ధతిలో భర్తీకి నోటిఫికేషన్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్కే నాగుల్ మీరా ప్రకటన జారీ చేశారు, ఈ అధ్యాపక పోస్టుకు ఎం.ఎస్సి జువాలజీ పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ నాగుల్ మీరా అన్నారు, అక్టోబర్ 18 తారీకు లోపు దరఖాస్తులను కళాశాల ప్రిన్సిపాల్ కు అందజేయాలని తెలియజేశారు.

# అక్రమ తవ్వకాలపై ఆకస్మిక తనిఖీ..





**జిల్లా మైన్స్ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి..**

**కోరుకొండ, పెన్ పవర్, అక్టోబర్ 16:**తూర్పు గోదావరి జిల్లా కోరుకొండ మండలం రాఘునపురం గ్రామ పరిధిలో అక్రమంగా గ్రావెల్ త్రవ్వకాలు జరుగుతున్న సమాచారంపై జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగిందని జిల్లా మైన్స్ అధికారి డి ఫణి భూషణ్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలియ చేశారు.తనిఖీ సమయంలో అక్రమంగా గ్రావెల్ త్రవ్వకాలు నిర్వహిస్తున్న గుంతలు, త్రవ్వకాలకు ఉపయోగించిన టాటా హిటాచి (చైన్ మౌంటెడ్ పాన్) యంత్రాన్ని గుర్తించారు. అప్పుడు అక్కడ ఉన్న ఆపరేటర్ మురమల్ల ప్రసాద్ (%బా/శీ% లచ్చన్న, మోడకూరు పంచాయతీ, కొత్తపేట (గ్రామం) ను అదుపులోకి తీసుకున్నారు.సంబంధిత ప్రదేశానికి ఎటువంటి శాఖాపరమైన అనుమతులు లేవని నిర్ధారించడంతో, ఇది అక్రమ త్రవ్వకంగా గుర్తించారు. అనంతరం సర్వే నంబర్లు 44/2, 44/3 లోని ప్రాంతంలో త్రవ్వకాలు జరిగినట్లు గుర్తించి కొలతలు వేయగా, మొత్తం 19,300 క్యూబిక్ మీటర్ల గ్రావెల్ అక్రమంగా త్రవ్వబడినట్లు తేలింది.

ఆ భూమి వంక బరాజు వెంకట సర్వేశ్వరరావు, వంక వరలక్ష్మి, గునమూరి ఆనందలక్ష్మి మరియు వంక సూర్యకుమారి లకు చెందినదని రాఘునపురం గ్రామ రెవెన్యూ అధికారులు తెలిపారు.అక్రమ త్రవ్వకాలకు ఉపయోగించిన టాటా హిటాచి యంత్రాన్ని స్థానిక రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో రాఘునపురం గ్రామంలో భద్రపరిచారు.అనుమతి లేని ప్రాంతాలలో త్రవ్వకాలు నిర్వహించినట్లయితే సంబంధితులపై గనులు మరియు భూగర్భ శాఖచే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ అధికారి హెచ్చరించారు. కేవలం అనుమతి పొందిన గనులలోనే త్రవ్వకాలు, రవాణా నిర్వహించవలసిందిగా సూచించారు.ఈ తనిఖీలో జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ అధికారి డీ. ఫణి భూషణ్ రెడ్డి, సర్వేయర్ పి. శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది ఎ. శ్రీనివాస్, వి. రామనపురం గ్రామ వీఆర్‌ఏ కె. మురళీ పాల్గొన్నారు.

## గంటా కృష్ణ ఆధ్వర్యంలో జనసేన కార్యకర్త కుటుంబానికి పరామర్శ





**తాళ్ళపూడి, పెన్ పవర్, అక్టోబర్ 16:**గజ్జరం గ్రామానికి చెందిన తోట దుర్గారావు కుమారుడు, జనసేన కార్యకర్త తోట వీర వెంకట రమణ(24) ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ తాళ్ళపూడి మండల అధ్యక్షులు గంటా కృష్ణ ఆధ్వర్యంలో కొవ్వూరు నియోజకవర్గంలోని జనసైనికులు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా గంటా కృష్ణ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ముందుగా ధైర్యం చెప్పారు. మీకు పార్టీ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఫోన్ కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని అన్నారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు పి.కె.రంగారావు, మద్దూరు సర్పంచ్ ఉప్పులూరి బాబ్జి, కొవ్వూరు మండల వైస్ ఎంపీపీ వీరమళ్ల నారాయుడు, కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు, పాస్టర్ యేసన్న, తిరుమలశెట్టి రామ్మూర్తి, బొక్కా నాగేంద్ర తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ఉన్నారు.

## శెట్టిబలిజ సంఘీయుల చేత సానా సతీష్ సన్మానం

కాకినాడ రూరల్ ఇన్‌చార్జ్‌గా నురుకుర్తి వెంకటేశ్వరరావుకు పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు



**కాకినాడ రూరల్,అక్టోబర్ 16 ,పెన్ పవర్:** కాకినాడ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నురుకుర్తి వెంకటేశ్వరరావు గారికి పదవి అప్పగించినందుకు కృతజ్ఞతగా శెట్టిబలిజ సంఘీయులు గురువారం రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబును పుష్పగుచ్ఛాలతో సన్మానించారు.ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ“సమాజానికి ప్రాతినిధ్యం కల్పించిన సానా సతీష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. నురుకుర్తి వెంకటేశ్వరరావు రూరల్ ప్రజల సమస్యలను సమర్థంగా పరిష్కరిస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నాం,” అన్నారు.రాజ్యసభ సభ్యులు సానా సతీష్ మాట్లాడుతూ, “సమాజ అభివృద్ధి, ప్రజా సేవే మన లక్ష్యం. అందరూ కలిసికట్టుగా పనిచేస్తే రూరల్ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది,” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ సంఘ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# యార్లగడ్డ లో సామూహిక సీమంతాలు



**వై రామవరం, పెన్ పవర్,అక్టోబర్ 16:** మండలంలోని యార్ల గడ్డ గ్రామంలో శ్రీ విద్యా ఉపాసకులు వారాహి పీఠాధిపతులు శ్రీ శ్రీ అరుణానంద స్వామి ఆశీస్సులతో 120 గిరిజన స్త్రీలకు సామూహిక సీమంతాలు గురువారం జరిపించడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమానికి హిందూ నేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తోట రామకృష్ణ, వనవాసి అల్లూరి జిల్లా అధ్యక్షులు కాటంరెడ్డి, పి వెంకటరమణ రెడ్డి ఆతిథ్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లాల పద్మావతి, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి క్రాంతి కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుందరి, ఇందు మిషన్ పౌండేషన్ వ్యవస్థాపకులు %ాతీఅఝుఘ్రఝు%, ప్రేమ్ కుమారి,లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ఉద్యమం -కురసాల కన్నబాబు

నేమాం గ్రామంలో వైఎస్సార్‌సీపీ నేతల సంతకాల సేకరణ కార్యక్రమం



**కాకినాడ రూరల్ ,అక్టోబర్ 16 పెన్ పవర్:** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన “కోటి సంతకాల ప్రజా ఉద్యమం”లో భాగంగా గురువారం కాకినాడ రూరల్ మండలం నేమాం గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు గౌరవనీయ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ మరియు కాకినాడ రూరల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు చేతుల్లోకి వెళ్లనీయకూడదు. ఇది పేద విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే నిర్ణయం. వైఎస్సార్‌సీపీ ప్రజల పక్షాన నిలబడి ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తుంది,” అని అన్నారు.కన్నబాబు నేతృత్వంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని తమ సంతకాలను చేశారు. ఈ సందర్భంగా గ్రామ రచ్చబండ కార్యక్రమం కూడా నిర్వహించి ప్రజల అభిప్రాయాలను స్వీకరించారు.కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రూరల్ నాయకులు, మహిళా నాయకులు, యువజన వర్గాలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎడ్ల కొండలో దిగబడిన ఆర్టీసీ బస్సు

**వై రామవరం, పెన్ పవర్, అక్టోబర్ 16 :** గురువారం రంపచోడవరం నుండి పాతకోట వెళుతున్న ఆర్టీసీ బస్సు ఎడ్లకొండ సమీపంలో దిగబడిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

గోకవరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఉదయం రంపచోడవరం నుండి పాతకోట వరకు వెళ్లి రంపచోడవరం వస్తుంది అని తెలిపారు. మధ్యాహ్నం రంపచోడవరం నుండి గుర్తేడు వరకు వెళ్లి తిరిగి వస్తుందని అన్నారు. సాయంత్రం రంపచోడవరం నుండి గుర్తేడు మీదుగా పాతకోట వెళ్లి తిరిగి వస్తుందని తెలిపారు. గురువారం ఉదయం పాతకోట వెళ్ళవలసిన బస్సు దారగడ్డ పంచాయతీ ఎడ్లకొండ సమీపంలో రోడ్డు పక్కన దిగబడిందని తెలిపారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డట్లు తెలిపారు.



# గోదావరి పుష్కరాల సన్నాహాలు వేగవంతం - ఘాట్ల పరిశీలనలో కలెక్టర్ కీర్తి చేకూరి





**కొవ్వూరు, పెన్ పవర్, అక్టోబర్ 16:** రానున్న గోదావరి పుష్కరాల దృష్ట్యా ఘాట్ల అభివృద్ధి పనులు, సౌకర్యాలు, భక్తుల సురక్షత ఏర్పాట్లపై హేతుబద్ధత విధానంలో ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ రాజమండ్రి, కొవ్వూరు డివిజన్ పరిధిలోని పుష్కరఘాట్ల వద్ద భక్తుల సౌకర్యం, శుభ్రత, రవాణా, భద్రత అంశాలపై అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆయా శాఖలు ప్రతిపాదించిన పనులని అనుసరించి ప్రతి శాఖకు బాధ్యతలను స్పష్టంగా కేటాయించిన మేరకు పుష్కరాలు ప్రారంభం కంటే ముందు ఆయా శాఖలు పనులు పూర్తిచేయాలన్నారు. గురువారం సాయంత్రం కలెక్టర్ పర్యటన నేపథ్యంలో గోష్పాదం క్షేత్రం, కృష్ణచైతన్య ఘాట్, భక్తనాజయ ఘాట్, శివాలయం ఘాట్, పింక ప్రధానం ఘాట్, క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ ఘాట్, హేవ్‌లాక్ బ్రిడ్జ్ ఘాట్, శ్రీనివాస ఘాట్, యెరినమ్మ ఘాట్ తదితర ఘాట్లను పడవ ద్వారా పరిశీలించారు. యెరినమ్మ ఘాట్ నుండి గోష్పాదం ఘాట్ వరకు తిరుగు ప్రయాణం పడవలో నిర్వహించారు. అనంతరం "గోదావరి నీరాజనం" పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సమీక్ష నిర్వహిస్తూ రానున్న గోదావరి పుష్కరాలు దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చి ఏర్పాట్లపై సమీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పుష్కరాల ఏర్పాట్లపై ఉన్నత స్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల బృందం సమీక్షా సమావేశం జరగనున్న నేపథ్యంలో, జిల్లా స్థాయిలో అన్ని విభాగాలు సమన్వయంతో ముందస్తు సన్నాహాలు వేగవంతం చేసే విధానంలో క్షేత్ర స్థాయిలో పరిశీలన చెయ్యడం జరుగుతోందని వెల్లడించారు. ఈ క్రమంలో కొవ్వూరు, రాజమండ్రి డివిజన్ల పరిధిలోని ప్రధాన ఘాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది అని తెలిపారు. భక్తుల సౌకర్యం, భద్రతా చర్యలు, పారిశుద్ధ్యం, రహదారి, రవాణా సదుపాయాలు, త్రాగునీరు, విద్యుత్, వైద్య సేవలు తదితర అంశాలపై విభాగాల వారీగా సమీక్షించి, తక్షణమే లోపాలను సరిదిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పుష్కరాల సమయంలో రాష్ట్ర స్థాయి పర్యవేక్షణ బృందం కూడా జిల్లాలో పర్యటించే అవకాశం ఉందన్నారు. ప్రతి ఘాట్ వద్ద సదుపాయాలు సమగ్రంగా ఉండేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి, ఘాట్ల అభివృద్ధి ప్రతిపాదనలు హేతుబద్ధంగా సిద్ధం చేయాలని, పనులను ప్రతిష్ఠాత్మకంగా పూర్తి చేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను తెలుసుకునే దిశలో గోష్పాదం ఘాట్ నుండి కుమారదేవం సినిమా చెట్టు ఘాట్, కుమారదేవం సినిమా చెట్టు ఘాట్ నుండి గండి పోసమ్మ దేవాలయ ఘాట్ వరకు రోడ్డు మార్గంలో ఘాట్ల పరిస్థితిని కలెక్టర్ పరిశీలించారు. రూట్ మ్యాప్ ప్రకారం మొత్తం వివరాలు అధికారులు తెలియ చేశారు. కొవ్వూరు వద్ద గోదావరి ఒడ్డున పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు నిర్మాణంలో ఉన్న పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టు పురోగతిని అధికారులు కలెక్టర్ కు తెలియ చేయడం జరిగింది. 26 కాటేజీలు, బార్, రెస్టారెంట్, స్విమ్మింగ్ పూల్, కాన్ఫరెన్స్ హాల్ వంటి సౌకర్యాలతో కూడిన ఈ ప్రాజెక్టులో 60 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు 2027 పుష్కరాలు ప్రారంభానికి ముందే గానే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, శ్రీవత్స కన్సల్టెంట్స్ బి.కిరణ్, నాయకులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, సూరాపనేని చిన్ని, మున్సిపల్ ఏఈ జి.సందీప్, ఇరిగేషన్ ఈఈ జి.శ్రీనివాస్, డిఈ కే.త్రినాథ్, ఏఈ మణికంఠ, జిల్లా టూరిజం ఆఫీసర్ పి.వెంకటాచలం, ఆర్డీ సిహెచ్.పవన్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ జి.రూప్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ మహోన్నతమైన వ్యక్తి ప్రధాని మోదీ-సువర్ణ రాజు



**గోపాలపురం,పెన్ పవర్ అక్టోబర్ 16 :**భారతీయులు గర్వించదగ్గ మహోన్నతమైన వ్యక్తి ప్రధాని నరేంద్ర మోదీ అని జనసేన గోపాలపురం నియోజకవర్గం ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు కొనియాడారు.సూపర్ జీఎస్టీ పై గోపాలపురంలో గురువారం ఆటోవాలాలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.దేవరపల్లి ఉప రవాణా శాఖ అధికారి వెంకటరమణ అధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన కార్యక్రమానికి సువర్ణ రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి పాలనలో రాష్ట్రం దినదిన అభివృద్ధి చెందడం ఆనందదాయకం అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లు ఎంతో ఉత్తమమైన నిర్ణయాలు తీసుకుని ప్రజలకు మంచి పాలన అందిస్తున్నారన్నారు.ఇదిలా ఉంటే ప్రధాని మోదీ నాయకత్వంలో గత పది ఏళ్లలో లేనంత అభివృద్ధి సాధించడం ఆనందదాయకం అన్నారు.వివిధ రకాల వస్తువుల ధరలు ప్రజలకు భారం అవుతుందన్న విషయాన్ని గ్రహించిన ప్రధాని 28% ఉన్న జీఎస్టీని 18 శాతానికి తగ్గించారన్నారు.దీంతో ఎన్నో రకాల వస్తువులు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు.రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రధాని అడిగిన వెంటనే స్పందించి ఎన్నో నిధులు మంజూరు చేస్తున్నారన్నారు.అనంతరం ఉప రవాణా శాఖ అధికారి వెంకటరమణ మాట్లాడుతూ జీఎస్టీ ని తగ్గించడం కారణంగా ఎన్నో విలువైన వస్తువులు ప్రజలకు తక్కువ ధరకే లభిస్తున్నాయన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు జీఎస్టీ పై అవగాహన కల్పిస్తున్నామన్నారు.కార్యక్రమంలో భాగంగా చెక్ పోస్ట్ సెంటర్ వద్ద నాలుగు రోడ్ల కూడలిలో ర్యాలీ,అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కొర్లపాటి రాము,గద్దె హరిబాబు,గెల్లా శ్రీనుబాబు,పోసిన గణపతి,రొంగల సత్యనారాయణ,జ్యేష్ఠ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జనం కోసమే జనసేన-దొడ్డిగర్ల సువర్ణ రాజు



**గోపాలపురం,పెన్ పవర్ అక్టోబర్ 16 :**జనం కోసమే జనసేన పార్టీని పవన్ కళ్యాణ్ స్థాపించారని జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు పేర్కొన్నారు.నియోజకవర్గంలోని నల్లజర్ల మండలం దూబచర్ల గ్రామానికి చెందిన కంచర్ల నాగేశ్వరరావు కు చెందిన గృహం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కి గురైంది.ఆ కారణంగా మంటలు పుట్టి ఇల్లు,వస్తువులు కాలి బూడిదయ్యాయి.అలాగే ఇంట్లో ఉన్న 7 లక్షల రూపాయల నగదు మూడున్నర కాసుల బంగారం అగ్నికి ఆహుతైందని సువర్ణరాజు తెలిపారు.అయితే ఆ కుటుంబం వారు నిరాశ్రయులు కావడంతో జనసేన పార్టీ తరపున సమకూర్చిన 18 వేల రూపాయల నగదు నిత్యావసర వస్తువులను సువర్ణరాజు చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా సువర్ణరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడానికే జనసేన పుట్టిందని సమస్య ఉన్న చోట జనసేన నాయకులు ప్రత్యక్షం అవుతారన్నారు.తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం వెన్నతో పెట్టిన విద్య అన్నారు.జనసైనికులు తమ పార్టీ అధినేతను ఆదర్శంగా తీసుకుని ఎన్నో సమాజ సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు.సమస్యలతో సతమతమవుతున్న ప్రతి వారికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు.జనసైనికులు రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని సువర్ణరాజు సూచించారు.ఇటువంటి కార్యక్రమాలు చేపట్టిన దూబచర్ల గ్రామ జనసేన పార్టీ నాయకులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చోడసాని బాపిరాజు,పార్టీ నాయకులు శివకాల సురేష్,పూరెల్ల సత్యనారాయణ,కొత్తపల్లి హరిబాబు,గుడిసె శివకృష్ణ,ఉన్నమట్ల సత్య,గుండాబత్తుల వరుణ్ కుమార్,పెనుమాక కిషోర్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నగరంలో మద్యం సిండికేట్ లో చక్రం తిప్పుతున్న టిడిపి నగర ఆధ్యక్షుడు మజ్జి రాంబాబు

- ఆనంద్ రీజెన్సీ కేంద్రంగా ఎక్సైజ్ అధికారులు, సిండికేట్ నాయకులు సమావేశాలు ?
- చిత్తశుద్ధి ఉంటే తెలుగుదేశం అధిష్టానం సస్పెండ్ చేయాలి
- మీడియా సమావేశంలో వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎంపీ భరత్ రామ్ వీడియో సాక్ష్యంగా ఆరోపణలు





**రాజమహేంద్రవరం, పెన్ పవర్,అక్టోబర్ 16 :** ప్రజల ఆరోగ్యాలను పణంగా పెట్టి నకిలీ మద్యం అమ్మకాలకు, సిండికేట్లుగా ఏర్పడి నకిలీ మద్యం దోపిడీకి పాల్పడుతున్న టిడిపి నాయకుల బండారం బట్టబయలు అయిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ పేర్కొన్నారు.గురువారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, లిక్కర్ సిండికేట్ గా రాజమండ్రి అర్బన్, రూరల్ ప్రాంతాలలో చక్రం తిప్పుతున్న తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం అధ్యక్షులు మజ్జి రాంబాబు లిక్కర్ సిండికేట్ వ్యవహారాలు నడుపుతున్నట్లు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఆనంద రీజెన్సీ లో మద్యం షాపుల సిండికేట్ సభ్యులతో రాంబాబు జరిపిన సంభాషల వీడియోను మీడియా ముందు ప్రదర్శించారు. రాజమండ్రి పరిధిలో ఉన్న 39 షాపుల యజమానులు ఐక్యతతో రేట్లు పెంచి అమ్మకాల సాగించాలని నిర్ణయించారని తెలిపారు. నకిలీ మద్యం అమ్మకాలు, బెల్టు షాపులు నిర్వహణ ఏ ప్రాంతంలోని వారు ఆ ప్రాంతంలోనే అమ్మకాలు సాగించాలని ఒప్పందం పడినట్లు తెలిపారు. మద్యం సిండికేట్ లు అమ్ముతున్న అధిక ధరల కు అడ్డు చెప్పకుండా షాపుల్లో అమ్మకాలను బట్టి ఎక్సైజ్ అధికారులకు లంచాలు ఇవ్వాలని నిర్ణయించారని తెలిపారు. సిండికేట్లలోని షాపుల పై ఎక్సైజ్ అధికారులు ఎక్కువ కేసులు పెడితే ఎక్సైజ్ నిబంధనల ప్రకారం రద్దు చేస్తారు కాబట్టి ఒక షాపుకు ఒక్క కేసు మాత్రమే నమోదు చేసేలా లాటరీ తీద్దామని దీనికి సిండికేట్ సభ్యులు అంగీకరించాలని మజ్జి రాంబాబు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. షాపులపై కేసులు పెడితే కేసు పెట్టిన షాపు యజమాని నష్టపరిహారం చెల్లించాలని ఒప్పందం చేసుకోవడం దారుణమన్నారు. 39 షాపుల యజమానుల నుంచి 100 రూపాయల బాండ్ పేపర్ పై సంతకాలు తీసుకొవడం తోపాటు, లక్ష రూపాయలు విలువ గల చెక్కులను తీసుకోవాలని మద్యం సిండికేట్లు నిర్ణయానికి వచ్చారని తెలిపారు. మద్యం షాపుల నిర్వహణలో 39 షాపుల సిండికేట్ యజమానులు ఐక్యతతో ముందుకు సాగాలని టిడిపి నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు సూచించడం దారుణమని అన్నారు. లంచాలు ఇచ్చి సంబంధిత అధికారులను ప్రలోభం పెట్టేందుకు లోపాయి కారిగా యత్నాలు చేస్తున్న టిడిపి అధ్యక్షుడు మజ్జి రాంబాబు పై సెక్షన్ 37(ఎ ), 39(1)(2) ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ యాక్ట్ అండ్ బిఎన్ఎస్ సెక్షన్ 274, 276, కేసు నమోదు చేయాలని భరత్ రామ్ డిమాండ్ చేశారు. ఎక్సైజ్ అధికారులు నకిలీ మద్యంపై ఉక్కు పాదం మోపాలని , ప్రజల ప్రాణాలను కాపాడాలని తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి, మజ్జి ని వెనకేసుకొస్తున్న ఇవి ఎం ఎమ్మెల్యే లకు చిత్తశుద్ధి ఉంటే తెలుగుదేశం అధిష్టానం మజ్జి ని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆలమూరును తూర్పు గోదావరి జిల్లాలో కలపాలి



**ఆలమూరు, పెన్ పవర్,అక్టోబర్ 16:**ఆలమూరు మండలాన్ని తూర్పుగోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరంలో కలపాలని, ఈ మండల వాసుల కోరిక బలీయంగా మారడంతో జేఏసీ ఏర్పాటైన విషయం విధితమే. ఈ మేరకు గురువారం జెఎసి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సమత కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో కార్యచరణకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అన్ని పార్టీల నాయకులు ప్రజలు ఉద్యోగులు అందరూ ముక్తకంఠంతో ఆలమూరు మండలాన్ని రాజమహేంద్రవరంలో కలపాలని కోరుకుంటున్నారన్నారు. మన పక్క నియోజకవర్గమైన మండపేటను కోనసీమ నుండి వేరుచేసి రాజమహేంద్రవరంలో కలపాలని అక్కడ శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రభుత్వం దృష్టికి, జిల్లాల విభజన కమిటీ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అలాగే ఆలమూరు మండల జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ప్రజా సంఘాల నేతలు, ప్రజలందరూ కలసి ప్రస్తుత శాసనసభ్యులైనటువంటి బండారు సత్యానందరావు దృష్టికి వారి ఆవేదనను తీసుకెళ్లారు. మండలం నుండి అమలాపురం వెళ్లడానికి, పడే ఇబ్బందులను తీసుకువెళ్లి ఆలమూరు మండలాన్ని రాజమహేంద్రవరంలో కలిపేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ల వలసిందిగా ఎమ్మెల్యేను జేఏసీ కోరేందుకు తీర్మానించారు. అలాగే ఆయనతోటే పాటు నియోజకవర్గ ప్రముఖ రాజకీయ నాయకులకు సమస్యను వివరించాలని వారు సమ్మతించారు. అలాగే ఈ నెల 27న ఈ కరపత్రాలతో పాటు స్థానిక తహసిల్దార్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ లకు వినతి పత్రాలు అందించి మండలాన్ని రాజమహేంద్రవరంలో కలపాలని వారంతా డిమాండ్ చేద్దామని పేర్కొన్నారు. అంతిమంగా ప్రభుత్వాందే నిర్ణయం కనుక నియోజకవర్గ ప్రజాప్రతినిధిగా ఉన్న శాసనసభ్యులకు ఒక ప్రత్యేక వినతి పత్రం అందించి మండలాన్ని రాజమహేంద్రవరంలో కలిపేందుకు పూర్తి సహకారాన్ని కోరదామని వారంతా ముక్తకంఠంగా ఏకీభవించారు. ఈ కార్యక్రమంలో జెఎసి సభ్యులు నాతి కుమార్ రాజా, కొండే రామకృష్ణ, కొపనాతి శ్రీనివాసరావు, తాడి మధుసూదన్ రెడ్డి, యాళ్ల రవిరాజ్, కట్ట సత్య ప్రసాద్, మిద్దె పురుషోత్తం, తాడి రామకృష్ణారెడ్డి, శలబందు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకర రాజమండ్రిలో భాగంగా థీమ్ పార్క్ లు ఏర్పాటు చేస్తున్నాం





- రూ . 50 లక్షలతో యోగ థీమ్ పార్క్ అభివృద్ధి చేసాం
- 10వార్డులో యోగ పార్క్ ప్రారంభించిన ఎమ్మెల్యే వాసు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 16:**కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజల వద్దకే అభివృద్ధి తీసుకెళ్ళి, అన్ని ప్రాంతాల వారికి ఆహ్లాదం కలిగే విధంగా యోగా థీమ్ పార్క్ ప్రారంభించామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. త్వరలో మ్యూజిక్ థీమ్ పార్క్ ను ప్రారంభిస్తామని తెలిపారు. స్థానిక 10వ వార్డు, మోడల్ కాలనీలో సుమారు రూ. 50 లక్షలతో యోగా థీమ్ తో ఆధునికరించిన యోగానంద స్వామి పార్కును ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కూటమి నాయకులు, కమిషనర్ రాహుల్ మీనా తదితరులతో కల్సి గురువారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ సుమారు రూ 40లక్షలతో యోగ థీమ్ పార్క్ అభివృద్ధి చేశామన్నారు. నగరంలో రానున్న థీమ్ బేస్డ్ పార్క్ల లో యోగా పార్క్ ఒకటన్నారు.
ఎన్నికలకు ముందు "ఆరోగ్య రాజమండ్రిని" నిర్మిస్తామని హామీ ఇచ్చామని అందులో భాగంగా పార్కుల న్నింటినీ అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. యోగ పార్కులో ఆదిగురు శ్రీ పతంజలి విగ్రహాన్ని ప్రతిష్టించి, పతంజలి ధ్యాన మందిరంగా తీర్చిదిద్దామని ఎమ్మెల్యే వాసు తెలిపారు. చుట్టూ వెల్నెస్ ట్రాక్ ఏర్పరచామని, ఇది ఏపీలో ఉన్న ఏకైక వెల్నెస్ ట్రాక్ పార్క్ గా ఎమ్మెల్యే వాసు అభివర్ణించారు. వాకింగ్ ట్రాక్ కి 40 రకాల ఔషధ మొక్కలతో 12వేల మొక్కలను ఏర్పాటుచేశామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఇవి ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. వెల్నెస్ పార్క్ ని మ్యాచ్ ఆయేవిధంగా భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున షెడ్డు వేయిస్తామని ఎమ్మెల్యే వాసు ప్రకటించారు.
ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ఆయుర్వేద మొక్కలు, పతంజలి విగ్రహం ఏర్పాటుచేస్తూ యోగ పార్క్ అభివృద్ధి చేయడం అభినందనీ యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కాశీ నవీన్ కుమార్, అత్తి సత్యనారాయణ, పిక్కి నాగేంద్ర, బొమ్మల దత్తు, వై శ్రీను, జామి సత్యనారాయణ, రేలంగి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుతో ప్రతీ కుటుంబానికి లబ్ది

## డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు

**పెద్దాపురం, పెన్ పవర్, అక్టోబర్ 16 :** జీఎస్టీ తగ్గింపుతో ప్రతీ కుటుంబానికి లబ్ది చేకూరుతుందని డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) పేర్కొన్నారు. సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ కార్యక్రమం అమలులో భాగంగా రవాణా, పోలీస్, కమర్షియల్ శాఖల ఆధ్వర్యంలో పెద్దాపురం పట్టణంలో గురువారం ఆటో ర్యాలీ చేపట్టారు. స్థానిక దర్గా సెంటర్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన ఈ ర్యాలీని డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అవగాహనా సమావేశంలో తుమ్మల బాబు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో మోటార్ రంగంలో ఏ విధంగా ఆర్థికాభివృద్ధి సాధించవచ్చో అవగాహన కల్పించారు. జీఎస్టీ సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యాయంగా మిగిలిపోతుందని, నాలుగు స్లాబులుగా ఉండే జీఎస్టీని కేంద్ర రెండు స్లాబులుగా సంస్కరించిందని అన్నారు. మనం తయారు చేసిన వస్తువుల మనమే కొనుక్కునే విధంగా ఉండాలని దీని ద్వారా ఆర్థిక వ్యవస్థ




బలపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్ ప్రసాద్, కూటమి నాయకులు రాజా సూరిబాబు రాజు, నిమ్మకాయల రంగనాగ్, కాకినాడ రామారావు, నూనే రామారావు, పొలమరశెట్టి సత్తిబాబు, రేలంగి వెంకట్రావు, పెద్దాపురం పట్టణ, మండల పరిధిలో గల వివిధ ఆటో యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారి శాంతి కళ్యాణం.



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 16:**మండల కేంద్రమైన ఆలమూరు శ్రీదేవి,భూదేవి సమేత జనార్ధనస్వామివారి ఆలయంలో స్వామి, అమ్మవార్లకు గురువారం ఆలమూరు గ్రామ వాస్తవులు చిలకమర్తి శ్రీనివాస్ దంపతుల ద్వితీయ కుమారుడు చిలకమర్తి వెంకట సంతోష్ సాయిదత్త దంపతులుచే శాంతి కళ్యాణం నిర్వహించారు. ఆలయ అర్చకులు కె.వి.ఎస్ ప్రభాకరాచార్యులు, సాయి భగవాన్ ఆచార్యుల ఆధ్వర్యంలో వేదోక్తంగా, అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించారు.కార్యక్రమంలో చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, కార్య నిర్వహణధికారి బి.నరేంద్ర కుమార్, పాలకమండలి సభ్యులు బొబ్బా రాంబాబు,చిన్నం సుబ్బలక్ష్మి, దిభాష్యం సత్యలక్ష్మి, సబ్బవరపు రాయమ్మ, అయినవిల్లి వీర వెంకట సత్యనారాయణ, కట్టా శ్రీనివాస్, కొప్పాడి జయ బాబు, దారాదుర్గ భవాని, భక్త బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఎన్నికైన సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

- కొత్తపేట డివిజనల్ స్థాయి విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీలో కముజు శ్రీను, కొమ్మర శ్రీనివాసుకు చోటు





**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 16:**కొత్తపేట నియోజకవర్గ ప్రజలకు గర్వకారణంగా, స్థానిక యువ నాయకులు కముజు శ్రీను (కొత్తపేట గ్రామం)కొమ్మర శ్రీనివాసు (మెర్లపాలెం గ్రామం) డివిజనల్ స్థాయి విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ నియామకంతో నియోజకవర్గం మొత్తం ఆనందభరిత వాతావరణంలో మునిగిపోయింది.

ఈ సందర్భంగా, ఎన్నికైన సభ్యులు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వాడపాలెం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి, శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే వారిని ఆప్యాయంగా ఆహ్వానించి, శాలువ కప్పి సన్మానించారు.

ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ %–

%సమాజానికి అంకితభావంతో పనిచేసే యువతే విజిలెన్స్ కమిటీల్లో ఉండాలి. ప్రజా సమస్యలను సమయానికి గుర్తించి, పారదర్శకతతో పరిష్కరించడంలో ఈ కమిటీ కీలకపాత్ర పోషిస్తుంది. కముజు శ్రీను, కొమ్మర శ్రీనివాసు లాంటి సేవాభావం కలిగిన నాయకులు సభ్యులుగా రావడం ఎంతో సంతోషకరం అని పేర్కొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారమే నా ప్రాధాన్యత. అభివృద్ధి, శాంతి, సమాన హక్కుల దిశగా మనం కలిసి ముందుకు సాగాలి. విజిలెన్స్ కమిటీల ద్వారా గ్రామీణ స్థాయిలో అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చు, అని వ్యాఖ్యానించారు.

సభ్యులు కముజు శ్రీను, కొమ్మర శ్రీనివాసు మాట్లాడుతూ %–

%ఎమ్మెల్యే ప్రేరణతో, ప్రజల సహకారంతో పారదర్శక పాలన కోసం కృషి చేస్తాము. గ్రామీణ ప్రజల సమస్యలను నేరుగా గుర్తించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాము, అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యాలయం ఆవరణలో అభినందనలు, శుభాకాంక్షలతో హర్షాతిరేక వాతావరణం నెలకొంది.

# సమగ్ర సస్యరక్షణ పద్ధతులతో అధిక దిగుబడి



**పెద్దాపురం, పెన్ పవర్, అక్టోబర్ 16 :** రైతులు పంటలకు సమగ్ర సస్య రక్షణ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని పెద్దాపురం ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ సునీత అన్నారు. మండల పరిధిలోని చినబ్రహ్మదేవం, కొండపల్లి గ్రామాల్లో మామిడి, జీడి మామిడి తోటల్లో సమగ్ర యాజమాన్య పద్ధతులపై గురువారం అవగాహనా సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా మామిడి, జీడి మామిడి సాగు చేసే రైతులు నాణ్యమైన సాధించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఎరువులు వాడకంపై అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్, మామిడి, జీడి మామిడి, బొప్పాయి, జామ, కొబ్బరి సాగుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, డ్రిప్ ఇరిగేషన్, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మరింత సమాచారం కోసం రైతులు తమ సమీపంలో ఉన్న రైతు సేవ కేంద్రాలను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖాధికారిణి కె. సత్య శైలజ, ఏపీఎంఐపి పిడి జి.వి.వి.వి. ప్రసాద్, అధిక సంఖ్యలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ అవగాహన ర్యాలీ





**రంపచోడవరం, పెన్ పవర్, అక్టోబర్ 16:**రంపచోడవరం రవాణా శాఖ ఆధ్వర్యంలో “సూపర్ జివిస్టి –సూపర్ సేవింగ్” అవగాహన కార్యక్రమం గురువారం రంపచోడవరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్టీవో రాజేష్ మాట్లాడుతూ ప్రజలకు జీఎస్టీ తగ్గింపుతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. రవాణా శాఖ, స్థానిక షోరూమ్ డీలర్లు సంయుక్తంగా మోటారు సైకిళ్ళు, కార్లతో బైక్ అండ్ కార్ ర్యాలీ నిర్వహించారు. వాహనాలపై భారీగా జీఎస్టీ తగ్గడం వినియోగదారులకు అనుకూలంగా ఉందని, దీని వల్ల వాహనాల ధరలు మరింత అందుబాటులోకి వస్తాయని అంటూ నినాదాలు చేశారు. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని జీఎస్టీ విధానంపై అవగాహన పెంపొందించుకున్నారు. ఈ కార్యక్రమంలో షోరూం డీలర్స్ యువత భారీ ఎత్తున పాల్గొన్నారు.

# పౌష్టికాహారం తీసుకోవాలి-ఎంపీపీ కృష్ణారెడ్డి





**గంగవరం, పెన్ పవర్, అక్టోబర్ 16:**గర్భవతులు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతులుగా ఉండాలని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి సూచించారు. ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ్ మహా కార్యక్రమం గురువారం మండలంలోని కొమరవరంలో సిడిపిఓ సుచరిత ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించగా ఎంపీపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణకు అంగన్వాడి వైద్యారోగ్య శాఖ సిబ్బంది ఇచ్చే సలహాలు సూచనలు పాటిస్తూ ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. సిడిపిఓ సుచరిత ఆదిలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసే పౌష్టికాహారంతో పాటు స్థానికంగా లభించే పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలన్నారు. స్థానికంగా లభించే మునగాకు ఎన్నో పోషక విలువలు కలవని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కుమారి ,అంగన్వాడీ వర్కర్ రామయమ్మ తదితరులు .పాల్గొన్నారు

# ప్రశాంతంగా శ్రీరంగపట్నం పిఎసిఎస్ మహాజనసభ..





**కోరుకొండ, పెన్ పవర్, అక్టోబర్ 16:** శ్రీరంగపట్నం పిఎసిఎస్ మహాజనసభ ప్రశాంతంగా ముగిసింది. రైతు సహకార సంఘం మహాజనసభ గురువారం త్రీ మెన్ కమిటీ చైర్మన్ అడపా వీరబాబు, డైరెక్టర్లు వెంకటరమణ, మంగ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మాజీ సీఈవో స్వర్గీయ శ్రీనివాసరావు మూడు కోట్ల 36 లక్షల రూపాయలు అవకతవకులకు పాల్పడ్డారని ఎంక్వయిరీలో తేలిందని సీఈవో గణపతి తెలిపారు. అదే విధంగా సొసైటీకి భారమైనటువంటి రెండు గోదాములద్వారా కోట్లాది రూపాయలు భారం పిఎసిఎస్ పై పడిందని తెలిపారు. ఈ సందర్భంగా అడపా వీరబాబు మాట్లాడుతూ రైతులందరూ సహకరించాలని సంఘాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి సమిష్టిగా కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తనకాల నాగేశ్వరరావు, అడపా సుధీర్ కుమార్, మల్ల అప్పల నరసరావు రైతులు గ్రామస్తులు డిసిసిబి మేనేజర్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రమైన తాగునీటితోనే ప్రజా ఆరోగ్యం.





**కిర్లంపూడి, పెన్ పవర్, అక్టోబర్ 16:** పరిశుభ్రమైన తాగునీటితోనే ప్రజా ఆరోగ్యం ముడిపడి ఉందని,ఆరోగ్యం కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ మంచి నీటినే తాగాలని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. కిర్లంపూడి మండలం ఎస్ తిమ్మాపురం గ్రామ శివారున ప్రధాన రహదారి పక్కన శ్రీప్రపుళ్ళ అన్నపూర్ణ సమేత భద్రాద్రి రామలింగేశ్వర వాటర్ ప్లాంట్ ను గురువారం ఆయన నిర్మాణదాత బావిశెట్టి గణపతి చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. గ్రామ సర్పంచ్ మందేటి వీరలక్ష్మి పెద్దిరాజు కిర్లంపూడి టిడిపి మండలాధ్యక్షుడు వీరం రెడ్డి కాశీబాబు అధ్యక్షతన వీరవరం సొసైటీ డైరెక్టర్ నామసాని తాసు, కాసుల సోము నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ గ్రామానికి సేవ చేయాలనే సంకల్పంతో తన సొంత నిధులతో తాగునీరు అందించడానికి ముందుకు వచ్చిన బావిశెట్టి గణపతిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. గండికోట నాగేశ్వరరావు, మందేటి ముంగర్లయ్య, పురం హరీష్, రాజాల ప్రకాశం, కొమ్మర్తి మూర్తి,గాధి దుర్గబాబు, తాటిపర్తి అప్పన్న, పేరూరి చిట్టిబాబు పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, ఎంపీపీ తోట రవి, వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ సభ్యులు చదరం చంటిబాబు, కిర్లంపూడి సొసైటీ చైర్మన్ కుర్ల చినబాబు, టిడిపి నాయకులు తూము కుమార్, గుడాల రాంబాబు, కాళ్ళ వెంకటేష్, ఏలేరు డి సి చైర్మన్ నీలం శ్రీను, టిడిపి నాయకులు అనుకుల శ్రీకాంత్ పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసిపిలో వాలంటర్లుగా పని చేసిన గండికోట రాంబాబు, ధనకొండ శ్రీనివాస్ తోపాటు పలువురు టిడిపిలోకి చేరిన వారికి నవీన్ కుమార్ టిడిపి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

# అర్బన్ లో 141, రూరల్ లో 116 దీపావళి షాపులకు తాత్కాలిక లైసెన్స్‌లు జారీ




**ఆర్‌డీవో ఆర్. కృష్ణ నాయక్**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 16:**దీపావళి పండుగను పురస్కరించుకుని నగరపాలక సంస్థ పరిధిలో మొత్తం 141, రూరల్ పరిధిలో 116 దీపావళి షాపుల ఏర్పాటుకు తాత్కాలిక లైసెన్స్‌లు జారీ చేయడం జరిగిందని రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్. కృష్ణ నాయక్ తెలిపారు.

గురువారం ఆర్ట్స్ కళాశాల, సుబ్రమణ్య మైదానం, క్వారీ మార్కెట్, వి.ఎల్.పురం జంక్షన్ పరిధిలో షాపులు ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు ఇచ్చినట్లు చెప్పారు. 9 రూరల్ మండలాల్లో 116 లైసెన్స్‌లు జారీ చేశామని వివరించారు.

ఈ సందర్భంగా ఆర్‌డీవో ఆర్. కృష్ణ నాయక్ మాట్లాడుతూ, లైసెన్సు పొందిన వారు తప్పనిసరిగా భద్రతా చర్యలను అమలు చేయాలని, ప్రతి షాపు అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉంచాలని సూచించారు. ప్రతి ప్రాంగణంలో డ్రై కెమికల్ పౌడర్ ఫైర్ ఎక్స్‌టింగ్విషర్, నాలుగు ఇసుక బస్తాలు, 200 లీటర్ల నీరు కలిగిన డ్రమ్, 9 లీటర్ల నీటి టైప్ ఎక్స్‌టింగ్విషర్, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించేందుకు తగినంత నీరు తప్పనిసరిగా ఉంచాలని ఆదేశించారు.

షాపుల్లో విద్యుత్ వైర్లు వేలాడకుండా, సురక్షితంగా పెట్టాలని, విద్యుత్ శాఖ ఏఈ ధృవీకరించిన ఉపకరణాలు వాడాలని, ఎల్.ఇ.డి. లైట్ల వాడాలని తెలిపారు. ఆస్బెస్టర్ షీట్స్ లేదా జీ.ఐ. షీట్స్ మాత్రమే వాడాలని సూచించారు. పిల్లలను షాపుల్లో నియమించరాదని, దుకాణాల వద్ద ధూమపానం నిషేధిం చబడిందని, ఆర్‌డీవో ఆర్. కృష్ణ నాయక్ స్పష్టం చేశారు. ప్రతి లైసెన్సు పొందిన వ్యాపారులు పన్ను చెల్లించి మాత్రమే కార్యకలాపాలు ప్రారంభించా లన్నారు. లైసెన్స్ బదిలీ చేయరాదని, లైసెన్స్ షరతులను ఉల్లంఘిం చినట్లయితే రద్దు చేస్తామని హెచ్చరించారు. పేలుడు పదార్థాలను తప్పుగా నిర్వహించడం తీవ్రమైన నేరమని, కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్‌డీవో హెచ్చరించారు. పోలీస్, ఫైర్, రెవెన్యూ, విద్యుత్, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించామని తెలిపారు.

# జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై ర్యాలి






**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 16**

జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై ర్యాలి

ని గురువారం స్థానిక ఆర్ట్స్ కళాశాల నుంచి లాలా చెరువు వరకు అవగాహన ర్యాలినీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం జీఎస్టీ పన్నులను తగ్గించడం ప్రజలకు మేలు కోసం నిర్ణయం తీసుకోవడం జరిగిందనీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. రవాణా రంగానికి చెందిన రవాణా వాహనాలు , బస్సులు, మినీ బస్సులు పై 10 శాతం పన్నులు తగ్గించడం జరిగిందన్నారు. రైలు, మల్టీమోడల్ వాహనాల రవాణా పై, ట్రాక్టర్ల పై 7 శాతం, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ఏడు శాతం పన్నులు తగ్గించడం జరిగిందన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని అమలు చేసి, ప్రతి ఆటో డ్రైవర్ కు రూ.15 వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు.

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ద్వారా ప్రజలకి కలుగుతున్న ప్రయోజనాలను వ్యాపారస్థులు కూడా ముందుకు రావాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ విజ్ఞప్తి చేసారు.

జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ మాట్లాడుతూ, జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఎస్ జి ఎస్ ఎస్ పై జిల్లా స్థాయి లో చేపట్టిన అవగాహన కార్యక్రమం లో పాల్గొన్న వారికి కృతజ్ఞతలు తెలి పారు. . ప్రజల్లోకి వెళ్లి, ధరల్లో వచ్చిన వత్యాసాన్ని ప్రజలకి వివరించనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా పాంప్లెట్‌లు, పోస్టర్లను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆవిష్కరించి, ప్రజలకు పన్నుల తగ్గింపుతో కలిగే ప్రయోజనాలపై మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్, ఎం.వి.ఐలు చింత సంపత్ కుమార్, ఎం. రవికుమార్, ఎ.ఎం.వి.ఐలు పీ.వి.వి.డి. సాయికుమార్, జి. ప్రణీత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి రాష్ట్ర పర్యటనను నిరసిస్తూ నల్లజెండాలతో మజ్జివల్సలో నిరసన

- **గిరిజన మంత్రి,జిల్లాకలేకర్ ఆదేశాలను ఏమాత్రం విశ్వసించని గిరిజనులు.**
- **చలో కలక్టరేట్ విజయవంతం చేయాలని గిరిజన సంఘం పోరాట కమిటీ పిలుపు**
- **శాంతియుత చలో కార్యక్రమాన్ని అధికారులు అశాంతిని కలగజేయకండి.!**
- **పోరాట కమిటీ నాయకులు క్రిష్ణ రావు.**

**పెన్ పవర్ హుకుంపేట అక్టోబర్ 16:**హుకుంపేట మండలం మజ్జివలస, తుంబవలస గ్రామాలలో నల్లజెండాలు బెడ్జిలతో బారి నిరసన ప్రదర్శన, గిరిజన సంఘం కార్యదర్శి,పోరాట కమిటీ నాయకులు టి క్రిష్ణరావు,కన్వీనర్ కృష్ణం రాజు ఆధ్వర్యంలో చేపట్టడమైనదని వారు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి రాష్ట్ర పర్యటనలో బాగంగా, ఆదివాసి గిరిజన సంఘం,మరియు హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ వ్యతిరేక పోరాట కమిటీ పిలుపు మేరకు నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటనకు నిరసిస్తూ ఈ నిరసన ప్రదర్శన జరుగుతుందని అన్నారు.

హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్ర పర్యావరణ అనుమతులు వెనక్కి తీసుకోవాలని,ఏకపక్షంగా ప్రభుత్వం విడుదల చేసిన 51,13,2 జీఓ లను రద్దు చేయాలని,ఈ నిరసన యొక్క ప్రధాన ఉద్దేశమని అన్నారు.

హైడ్రో పవర్ ప్రాజెక్టును వెతిరేకిస్తూ ఆదివాసులు చేపడుతున్న ఆందోళనాలను.దృష్టిలో ఉంచుకొని గిరిజన మంత్రి సంధ్యారాణి, కలెక్టర్ దినేష్ కుమార్ గార్లు హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ పనులు నిలిపివేస్తున్నట్టు, ఆదివాసులు ఆందోళన చెందనక్కర లేదని చేసిన ఆదేశాలను ప్రభావిత ప్రాంత ప్రజలు మరియు పోరాట కమిటీ నాయకులు ఏమాత్రం విశ్వసనీయత చూపటం లేదన్నారు.

వారు జీఓ నెంబర్ 2, 13,51రద్దు చేయడం గూర్చి మాట్లాడ లేదన్నారు. జీఓ లు రద్దుచేసి శాశ్వతంగా హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం ఆపేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారన్నారు.

మంత్రిగారూ, కలక్టర్ ప్రాజెక్టు తాత్కాలిక నిలుపుదల కోసమే మాట్లాడు తున్నరానీ అన్నారు.

ఇది ఆదివాసులకు మోసం చేయడమే అన్నారు.

జీఓలు రద్దు చేయకపోతే ఉద్యమాలు ఆపే ప్రసక్తే లేదన్నారు.

రేపు ఛలో కలక్టరేట్ కార్యక్రమం విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

ఆదివాసులు,పవర్ ప్రాజెక్టు ప్రభావిత ప్రజలు చేసే, శాంతియుత చలో కార్యక్రమాన్ని అశాంతిని కలుగ జేయవద్దని పోలీసులకు,అధికారులకు ఆదివాసీ గిరిజన సంఘం పోరాట కమిటీ విజ్ఞప్తి చేస్తుందన్నారు ఈ కార్యక్రమానికి పోరాట కమిటీ నాయకులు కన్వీనర్ సురేష్ కుమార్ కృష్ణం రాజు ఎంపీటీసీ హరిబాబు పోరాట కమిటీ సభ్యులు నాయకులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతో ప్రజల్లో నమ్మకం పెంపొందించాం: ఎమ్మెల్యే పితాని

- అభివృద్ధికి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం
- ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం





**పెనుమంట్ర, పెన్ పవర్,అక్టోబర్ 16:**సంక్షేమఒ,అభివృద్ధి,పారదర్శక ఈ మూడు సూత్రాలే కూటమి ప్రభుత్వానికి మార్గదర్శకాలు అని ఆచంట ఎమ్మెల్యే, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు.

పల్లె పల్లెకు పితాని కార్యక్రమంలో భాగంగా ఆయన గురువారం పోడూరు మండలం మినిమించిలిపాడు, జగన్నాథపురం గ్రామంలో ప్రజలతో సమావేశమై, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతోపాటు అధికారులు, నాయకులతో కలిసి ప్రజా సమస్యలపై చర్చించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు మాజీ సర్పంచి, టిడిపి సీనియర్ నాయకుడు కొండేటి చల్లారావు మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆయన ప్రజాసేవా నిబద్ధత అందరికీ ఆదర్శమని ఎమ్మెల్యే పితాని గుర్తుచేశారు.ఈ సందర్భంగా

ఎమ్మెల్యే పితాని మాట్లాడుతూ

కుల, మత, ప్రాంత, పార్టీ భేదాలు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే మా ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.

ప్రజల అండతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే సంక్షేమం, అభివృద్ధి పథకాలు నేరుగా ప్రజలకు చేరేలా చర్యలు తీసుకుందని తెలిపారు.డీఎస్సీ ద్వారా ఉద్యోగాల భర్తీ, విద్యా రంగ అభివృద్ధి, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్, రైతుల కోసం అన్నదాత సుఖీభవ ఆటో డ్రైవర్లకు వార్షిక సహాయం, పింఛన్ రెట్టింపు వంటి పథకాలు ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నా అమలు చేస్తున్నామని చెప్పారు.గ్రామంలోని విద్యుత్, వీధిదీపాలు, తాగునీరు, కుక్కల సమస్యలు, అంగన్వాడి భవనాలు వంటి అంశాలను పరిష్కరించేందుకు అధికారులను ఆదేశించారు. 75కు పైగా ట్రాన్స్ఫార్మర్లు నియోజకవర్గంలో ఏర్పాటు చేశామని వివరించారు.అదనంగా, హిందూ స్మశానవాటిక నిర్మాణం కోసం టిడిపి సీనియర్ నాయకుడు దశిక రామ్మోహనరావు అందించిన రూ. 5 లక్షల సాయానికి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.ఎస్సీ సప్లై నిధుల ద్వారా మినిమించిలిపాడు, జగన్నాథపురం గ్రామాలకు రూ. 20 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, శాఖాధికారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తూర్పు గోదావరి డెల్టా బ్యాంకు కెనాల్ ఆధునికీకరణకు చర్యలు ప్రారంభం.



**కె గంగవరం పెన్ పవర్ అక్టోబర్ 16:**తూర్పు గోదావరి డెల్టా పరిధిలోని బ్యాంకు కెనాల్ ను ఆధునికీకరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ప్రాజెక్టు కమిటీ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కోటిపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ ఈరోజు మండపేట, రామచంద్రపురం నియోజకవర్గ పరిధిలోని లాకులను పరిశీలించామని చెప్పారు.తూర్పు డెల్టా పరిధిలో మొత్తం 20 లాకులు ఉన్నాయని, ఒక్క లాక్‌కి సుమారు కోటి రూపాయల మేరకు మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉందని నివేదికను సిద్ధం చేసి ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రికి సమర్పించనున్నట్లు తెలిపారు.గతంలో బ్యాంక్ ఎలాలు 16 మీటర్ల వెడల్పుతో ఉండేవని, ప్రస్తుతం ఆక్రమణలతో కుచించుకుపోయాయని ఆయన అన్నారు.బ్యాంకు కెనాన్ వెంబడి ప్లాస్టిక్ చెత్త, ఆక్రమణలు విపరీతంగా పెరిగిపోవడంతో వాటిని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతోందని, అందులో భాగంగా తూర్పు డెల్టా పరిధిలోని 20,010 కాలువలను పూడికతీసి ఆధునికీకరించడానికి ?8.30 కోట్లు వెచ్చించామని కుమార్ వివరించారు. అదనంగా డ్రైనేజీ పరిధిలో 147 పనులకు ?5 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్, వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకర్ రెడ్డి , కాజులూరు డిసి లాకాని కృష్ణ చైతన్య , సిరిపురం డిసి పేపకాయల నారాయణరావు, తాళ్ళరేవు డిసి వేగేశ్న భాస్కర్ రాజు,ఎర్రపోతవరం డిసి సుబ్రహ్మణ్యేశ్వర చౌదరి, రామచంద్రాపురం డిసి నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి, కోటిపల్లి డిసి విజయ గోపాల రాజు, మండపేట డిసి సుబ్బారెడ్డి , కొమరిపాలెం డిసి వేణుగోపాల్ రెడ్డి ,ఈఈ రామకృష్ణ , డిఈ పోచారావు , రమేష్, ఏఈలు ,లాక్ సూపరింటెండెంట్ లో,లస్కార్లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పరకాల లక్ష్యం ఏమిటీ

**విజయవాడ, అక్టోబరు 16 పెన్ పవర్:** ఒకప్పుడు చంద్రబాబుకు అత్యంత నమ్మకమైన మిత్రుడిగా ఉన్న పరకాల ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం కలిగిస్తున్నాయి. 2014 లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత పరకాల ప్రభాకర్ చంద్రబాబు ప్రభుత్వంలో కీలకంగానే ఉన్నారు. సలహాదారుగా పనిచేశారు. తర్వాత ఆయన ఇక రాజకీయాలకు దూరమయ్యారు. కేవలం అప్పుడప్పుడు విశ్లేషణలు మాత్రమే చేస్తున్నారు. పరకాల ప్రభాకర్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భర్త. హైదరాబాద్ లో ఉన్న పరకాల ప్రభాకర్ ఒక యూట్యూబ్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేశారు. అదీ గత ఎన్నికల్లో జరిగిన లోటుపాట్లను ఆయన ఎత్తి చూపారు. 2024 లో జరిగిన ఎన్నికల్లో దేశంలో ఐదు కోట్ల ఓట్లు అదనంగా లెక్కింపులో రావడం జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా 174 నియోజకవర్గాల్లో ఓట్ల శాతం పోల్ అయిన దానికంటే పెరిగితే మిగిలిన చోట్ల ఓట్ల శాతం తగ్గిందంటూ పరకాల అన్నారు. గత ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా పోలయిన ఓట్ల కటే ఐదు కోట్ల ఓట్లు లెక్కింపులో అదనంగా వచ్చాయని ఆయన చెప్పడం మాట అటుంచితే ఆయన ఆంధ్రప్రదేశ్ రాజకీయాల విషయాలను కూడా ప్రస్తావించారు. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో 49 లక్షల ఓట్లు అదనంగా కౌంటింగ్ లోకి రావడాన్ని పరకాల ప్రభాకర్ చెప్పడం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. అందుకే గెలిచే వాళ్లు ఓడిపోయారు.. ఓడిపోయే వాళ్లు గెలిచారంటూ కామెంట్స్ చేశారు.గత ఎన్నికల్లో వైసీపీకి 40 శాతం ఓట్లు వచ్చాయి. కూటమిలో ఉన్న టీడీపీ, బీజేపీ, జనసేనలకు అధికారం దక్కింది. ఈవీఎంలో జరిగిన లోపాల వల్లనే తమకు అన్యాయం జరిగిందంటూ ఎన్నికల ఫలితాల తర్వాత వైసీపీ పదే పదే ఆరోపణలు చేస్తుంది. ఒంగోలులో పోటీ చేసిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి సయితం న్యాయస్థానాన్ని ఆశ్రయించి తిరిగి లెక్కించాలని కోరారు. వైసీపీ నేతలకు కేవలం పదకొండు సీట్లకు మాత్రమే పరిమితం కావడంతో వారు విమర్శలకు దిగారు. ఇప్పుడు చంద్రబాబుకు ఒకనాడు సన్నిహితంగా ఉన్న పరకాల ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలతో మరోసారి ఈ విషయం టాపిక్ గా మారింది. పరకాల ప్రభాకర్ వద్ద ఏ ఆధారాలున్నాయన్నది మాత్రం ఆయన స్పష్టంగా చెప్పకపోవడం విశేషం. ఫలితాలు తారుమారు కావడానికి అధిక ఓట్లు పోలవ్వడమే కారణమని పరకాల వ్యాఖ్యలలో నిజమెంత అన్నది తేలాల్సి ఉంది.

# వైసీపీకి ఏమైంది...



**విజయవాడ, అక్టోబరు 16, ( పెన్ పవర్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో అసలు ఏం జరుగుతోంది? ఆ పార్టీ గత వైభవం దిశగా అడుగులు వేసే పరిస్థితి ఉందా? 2029 ఎన్నికల్లో సత్తా చాటే పరిస్థితి ఉందా? అసలు ఆ పార్టీలో ఏం జరుగుతోంది? ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. 2014 ఎన్నికల్లో ఆ పార్టీ ప్రతిపక్షానికి పరిమితం అయింది. కానీ అనతి కాలంలోనే అధికార టిడిపికి చుక్కలు చూపించింది. కానీ ఇప్పుడు ఎందుకు ఆ పరిస్థితి లేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విఫలమైందా? లేకుంటే టీడీపీ కూటమి ప్రభుత్వం గుణపాఠం నేర్చుకుందా? దీనిపై బలమైన చర్చ నడుస్తోంది. అయితే అప్పటికి ఇప్పటికీ కేంద్రం వైఖరి మారింది. అదే తెలుగుదేశం కూటమికి ప్లస్సు అయ్యింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మైనస్ గా పరిణమించింది.2014లో ఎన్డీఏలో కీలక భాగస్వామిగా ఉంది తెలుగుదేశం పార్టీ. అంతకుముందు బిజెపి వాజ్పేయి నేతృత్వంలో ఉండేది. ఆ తరువాత స్థానం లాల్ కృష్ణ అద్వానీ అలియాస్ ఎల్కే అద్వానీ ఉండేది. అప్పటికే చంద్రబాబు చతురత పనిచేసేది. మిగతా నేతలతో పోల్చుకుంటే చంద్రబాబు సీనియర్ కూడా. వయసు రీత్యా అటల్ బిహారీ వాజ్పేయి సీనియర్ కానీ.. క్షేత్రస్థాయిలోకి వచ్చేసరికి చంద్రబాబు అప్పటికే తనకు తాను నిరూపించుకున్నారు. ముఖ్యంగా నందమూరి తారక రామారావును అధికారానికి దూరం చేసి తాను సొంతం చేసుకున్నారు. అంతటి ప్రతికూల పరిస్థితుల్లో సైతం 1999 ఎన్నికల్లో ఉమ్మడి ఏపీలో గెలిచారు. అందుకే చంద్రబాబుకు వాజ్పేయి తో పాటు ఎల్కే అద్వానీ ఎంతో ప్రాధాన్యం ఇచ్చారు. కానీ 2014లో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ మరోసారి ఎన్డీఏకు దగ్గరయింది కానీ.. మునుపటి బిజెపి పెద్దల మాదిరిగా చంద్రబాబును నమ్మే స్థితి లేదు. దాని పర్యవసానం అనుభవించారు చంద్రబాబు. దాని నుంచి గుణపాఠాలు నేర్చుకుని 2024 ఎన్నికల్లో సర్వశక్తులు ఒడ్డి బిజెపిని తన ఆధీనంలోకి తెచ్చుకున్నారు చంద్రబాబు. అలా మూడు పార్టీల కలయికతో అద్భుత విజయం సొంతం చేసుకున్నారు.అయితే గత పరిస్థితుల దృష్ట్యా పవన్ కళ్యాణ్ బలమైన మద్దతుదారుడుగా మార్చుకున్నారు చంద్రబాబు. తద్వారా భారతీయ జనతా పార్టీని సైతం తన ఆధీనంలోకి తెచ్చుకున్నారు. ఎందుకంటే ఒక జాతీయ పార్టీగా మూడుసార్లు అధికారంలోకి వచ్చిన పార్టీకి ప్రజా వ్యతిరేకత అనేది సర్వసాధారణం. అదే సమయంలో మిత్రుల ద్వారా బలపడాలన్నది బిజెపి వ్యూహం. ఆ పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో పరిమితంగా ఉంది మిత్రపక్షాల పాత్ర. అదే సమయంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా పక్షం పెద్ద ప్రాంతీయ పార్టీలతో బలంగా ఉంది. అదే ఎన్డీఏ విషయంలో బిజెపి తర్వాత పెద్ద పార్టీగా టిడిపి ఉంది. అటు తరువాత నితీష్ నేతృత్వంలోని జెడియు, అకాలి దళ్, ఆపై దేవే గౌడ జెడిఎస్ ఉంది. అయితే ఉన్నంతలో తెలుగుదేశం పార్టీ సీనియర్. ఆపై చంద్రబాబు జాతీయస్థాయిలో మంచి నాయకుడు. అందుకే ప్రస్తుత పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీకి భారతీయ జనతా పార్టీ అధిక ప్రాధాన్యం ఇస్తూ వస్తోంది.అయితే బిజెపికి సిద్ధాంతపరంగా వ్యతిరేక పార్టీ వైయస్సార్ కాంగ్రెస్. ఆ పార్టీ పరోక్ష మద్దతు కే తప్ప.. ప్రత్యక్షంగా ఇచ్చే మద్దతుకు ప్రజలు హర్షించరు. ఆ విషయం బిజెపికి తెలుసు. అందుకే ఆ పార్టీని దూరంగా పెడుతోంది కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి. కానీ జగన్మోహన్ రెడ్డి తన వ్యక్తిగత అవసరాల దృష్ట్యా భారతీయ జనతా పార్టీతో మమేకం అయ్యేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అది పొలిటికల్ గా చాలా డ్యామేజ్ చేస్తోంది. 2014లో బలమైన ప్రతిపక్షంగా వైయస్సార్ కాంగ్రెస్ ఉంది. 2019లో ఏకపక్షంగా అధికారాన్ని సొంతం చేసుకుంది. 2024లో డిజాస్టర్ ఫలితాలను చవిచూసింది. అయినా సరే ఆ పార్టీ ఎందుకో ఇంకా బీజేపీ అంటూ జపం చేస్తోంది. అది ఎంత మాత్రం నష్టం తప్ప లాభం లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైఖరిలో మాత్రం మార్పు రావడం లేదు.

# కొండకు ఢీకొన్న లారీ.. డ్రైవర్ మృతి.. భారీగా ట్రాఫిక్ జామ్



**పెన్ పవర్:** ప్రకాశం జిల్లా గిద్దలూరు టు నంద్యాల హైవే ఘాటు రోడ్డులో కర్నూలు నుండి విజయవాడకు టీజీ వెంకటేష్ ఫ్యాక్టరీ నుండి కెమికల్ లోడుతో లారీ విజయవాడ బయలుదేరి వస్తుండగా గిద్దలూరు ఘాట్ రోడ్డు నందుమలుపు వద్ద గురువారం తెల్లవారం తెల్లవారుజామున లారీ అదుపుతప్పి కొండకు ఢీకొట్టింది. ఘటనలో లారీ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. లారీ రోడ్డు కు అడ్డంగా నిలిచిపోయింది .గిద్దలూరు టు నంద్యాల కు వాహనాలు పోవడానికి వీలు లేకుండా లారీ ఉండడంతో సుమారు ఒక కిలోమీటర్ మేరకు వాహనాలు నంద్యాల వైపు గిద్దలూరు వైపు నిలిచిపోయాయి.

# పరకామణి పాపం ఎవరిది...


**తిరుమల, అక్టోబరు 16 పెన్ పవర్:**




దేవ దేవుడి సన్నిధి. ఏడు కొండల వాడి ఖజానా. శేషాద్రివాసుడి హుండీ లెక్కించే అవకాశమే అదృష్టం. కానీ అందులో కూడా చేతివాటం ప్రదర్శించి పాపం అంటగట్టుకున్నారు కొందరు. తిరుమల తిరుపతి దేవస్థానం పరికామణి విభాగంలో జరిగిన దొంగతనం కేసు మళ్లీ లైమ్‌లైట్‌లోకి వచ్చింది. అప్పటి ఉద్యోగి రవికుమార్ 920 డాలర్లు కొట్టేశారని టీటీడీ విజిలెన్స్ అధికారులు ఏప్రిల్ 2023లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే ఏడాది సెప్టెంబర్‌లో లోక్ అదాలత్ ముందు రవికుమార్‌తో రాజీ కుదిరింది.ఈ రాజీ నిర్ణయం చట్టపరంగా ఎంతవరకు కరెక్ట్ అన్న వివాదం మొదలైంది. ఈ చోరీపై పూర్తిస్థాయి దర్యాప్తు జరగలేదని..ఓ జర్నలిస్టు హైకోర్టులో పిటిషన్ వేయడంతో మళ్లీ చర్చ స్టార్ట్ అయింది. పరకామణి చోరీ కేసుకు సంబంధించి..ఖజానా రికార్డులు, రాజీ ఒప్పంద పత్రాలు సీజ్ చేయాలని హైకోర్టు సూచించింది. అయితే పోలీస్ అధికారులు కోర్టు ఆదేశాలను పాటించలేదని లేటెస్ట్‌గా న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏకంగా పోలీస్ స్టేషన్లనే మూసివేయండి అంటూ ఘాటుగా స్పందించింది. దీంతో వెంటనే సీఐడీ అధికారులు రంగంలోకి దిగారు. పరకామణి కేసుకు సంబంధించి టీటీడీ పాలక మండలి తీర్మానాలు.. లోక్ అదాలత్‌లో రాజీ చేసిన ఫైల్స్ అన్ని పరిశీలించారు సీఐడీ అధికారులు. ఆ డాక్యుమెంట్స్ అన్నీ సీజ్ చేశారు. సీసీ పుటేజీను కూడా పరిశీలిస్తున్నామని అధికారులు చెప్తున్నారు. పరకామణి చోరీ కేసు నమోదైన తిరుమల వన్ టౌన్ పీఎస్‌లో రికార్డుల పరిశీలించారు.లోక్ అదాలత్‌లో రాజీ తర్వాత..పరకామణి లెక్కింపులో చోరీ చేసిన రవికుమార్..టీటీడీకి రూ.14 కోట్ల విలువైన ఆస్తులను విరాళంగా ఇచ్చినట్లు గుర్తించారు. అయితే రాజీ ద్వారా నిందితుడిపై చర్యలు నిలిపివేయడమే పెద్ద వివాదం అవుతోంది. ఈ విషయంపై ఇప్పటికే టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్‌రెడ్డి ఈ మధ్యే ప్రెస్‌మీట్ పెట్టి మరీ అప్పటి టీటీడీ పెద్దలపై అలిగేషన్స్ చేశారు. స్వామివారి సొమ్మును స్వాహా చేస్తే చర్యలు తీసుకోకుండా..ప్రైవేటుగా సెటిల్ చేయడమేంటి..అలా చేయడానికి మీకు ఎవరు అధికారం ఇచ్చారని ప్రశ్నించారు.శ్రీవారి హుండీని దొంగతనం చేసిన రవికుమార్ అనే వ్యక్తిని కోర్టులో నిందితుడిగా ప్రవేశపెట్టకుండానే..లోక్ అదాలత్‌లో రాజీచేయడం, అతడు చోరీ చేస్తుండగా సీసీ పుటేజీకి చిక్కడం వంటి బలమైన ఆధారాలు ఉన్నా చర్యలు తీసుకోకపోవడంపై కూటమి పెద్దలు డౌట్స్ వ్యక్తం చేస్తున్నారు. దాదాపు రూ.వంద కోట్ల వరకు శ్రీవారి హుండీ నుంచి దోచేశారని, 40 కోట్ల రూపాయల విలువైన ఆస్తులను బినామీ పేర్లతో రాయించుకున్నారని..భూమన కరుణాకర్‌రెడ్డి టార్గెట్‌గా అలిగేషన్స్ చేస్తున్నారు కూటమి నేతలుఆ మధ్య టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి బయటపెట్టిన వీడియోతో తిరుమల వేదికగా రాజకీయం మరోసారి వేడెక్కింది. అయితే తన మీద వచ్చిన ఆరోపణలపై భూమన కరుణాకర్‌రెడ్డి కూడా సీరియస్‌గానే రియాక్ట్ అయ్యారు. తాను టీటీడీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు పరకామణిలో దొంగతనం జరిగినట్లు నిరూపిస్తే తల నరుక్కుంటానని సవాల్ చేశారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే రవికుమార్ శ్రీవారి హుండీ లెక్కింపులో దొంగతనం చేశారని భూమన అంటున్నారు.రవికుమార్ కుటుంబ సభ్యులు పాప పరిహారంగా తమ ఆస్తులను టీటీడీకి రాసిచ్చారని చెప్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే పరకామణి చోరీ జరిగిందని..రవికుమార్ అనే వ్యక్తి వెనుక వైసీపీ నేతల హస్తం ఉందని కూటమి ఆరోపిస్తోంది. ఒక ఉద్యోగి టీటీడీకి రూ.14కోట్లు రాసిచ్చారంటే..శ్రీవారి ఖజానా నుంచి ఎంత కొట్టేశారో అర్థం చేసుకోవచ్చంటున్నారు.పైగా రవికుమార్ నుంచి అప్పుడు టీటీడీలో కీలకంగా ఉన్న నేతలు ఆస్తులు రాయించుకున్నారని కూడా ఆరోపిస్తున్నారు. ఇప్పుడు సీఐడీ విచారణతో ఇది ఎవరికి మెడకు చుట్టుకుంటుందోనన్న టెన్షన్ మొదలైంది. ఇప్పటికే రోజుకో ఇష్యూ ఏపీ పాలిటిక్స్‌ను షేక్ చేస్తోంది. ఇప్పుడు పరకామణి ఎపిసోడ్ ఎటు దారితీయబోతోంతో..ఎవరెవరు బుక్ అవుతారో వేచి చూడాలి మరి.

# రెగ్యులర్ ఎపిసోడ్‌లాగా రుషికొండ భవనాలు

**విశాఖపట్టణం, అక్టోబరు 16 పెన్ పవర్:**



ఎన్నికలకు ముందు అదే రచ్చ. ఎన్నికలు అయిపోయి..15 నెలలు అవుతున్నా..ఆ భవనాల చుట్టే ఏపీ పాలిటిక్స్ చక్కర్లు కొడుతున్నాయి. ఆ కట్టడాలు వైసీపీకి చేయాల్సినంత డ్యామేజ్ చేశాయి. కూటమికి కావాల్సిన ప్లస్ పాయింట్‌గా మారాయి. అయినా ఇప్పటివరకు రుషికొండ భవనాలు రెగ్యులర్ ఎపిసోడ్‌లాగా ఉండిపోతున్నాయి. ప్రతీ నెల రోజులకోసారి ఏదో విధంగా సాగరతీరంలో వైసీపీ హయాంలో కొండను తవ్వేసి కట్టిన కట్టడాల మీదే డిస్కషన్ నడుస్తోంది.ఇప్పుడు మరోసారిలైమ్‌లైట్‌లోకి వచ్చేసింది రుషికొండ ఇష్యూ. విశాఖ సాగర తీరాన వైసీపీ హయాంలో కట్టిన రుషికొండ భవనాల రచ్చ క్లైమాక్స్‌కు చేరేలా కనిపిస్తోంది. సర్కార్ క్యాబినెట్ సబ్‌కమిటీ చర్చలు స్టార్ట్ చేయడంతో..రుషికొండ నిర్మాణాలను దేనికి యూజ్ చేస్తారనే దానిపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. రుషికొండ భవనాలను ఏపీ సర్కార్ ఏం చేయబోతోంది?ప్రభుత్వమే వాడుకుంటుందా? రిసార్టులు, హొటల్స్ కోసం రెంట్‌కు ఇస్తారా? సబ్ కమిటీ సూచనలు ఎలా ఉండబోతున్నాయి? అనేది ఉత్కంఠ రేపుతోంది. ఇదంతా ఇలా ఉండగానే రుషికొండ భవనాలను మెంటల్ హాస్పిటల్‌గా మార్చాలని గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు వంటి వాళ్లు ప్రతిపాదించడం హాట్ టాపిక్ అవుతోంది.మంత్రివర్గ ఉపసంఘం భేటీ అయ్యి.. రుషికొండ భవనాలను ఏ విధంగా వినియోగించుకోవాలనే దానిపై చర్చించింది. ఎలాంటి ఉపయోగం లేకుండా ఉన్న రుషికొండ కట్టడాలతో నెలకు రూ.25 లక్షలు విద్యుత్ ఛార్జీలు, మెయింటనెన్స్ ఖర్చులు భరించాల్సి వస్తోందని చెబుతోంది ప్రభుత్వం. గతంలో రూ.7 కోట్లు ఆదాయం వచ్చే చోట ఇప్పుడు ప్రభుత్వం ఎదురు చెల్లించాల్సి వస్తుందని వాపోతున్నారు మంత్రులు. రుషికొండ ప్యాలెస్ వినియోగంపై ప్రజాభిప్రాయాలు కోరుతూ ప్రకటన ఇవ్వాలని, ప్రజల అభిప్రాయం ప్రకారం డెసిషన్ తీసుకోవాలి క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. హొటల్స్ నిర్వహణ, మానసిక వికలాంగుల చికిత్సాలయ ఏర్పాటు చేయాలంటూ వచ్చిన ప్రతిపాదనలు, సలహాలను మంత్రివర్గ ఉపసంఘం పరిశీలిస్తోందట. అయితే ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్న తర్వాతే రుషికొండ భవనాలపై ఓ నిర్ణయానికి రావాలని భావిస్తున్నారట.రుషికొండ భవనాలను విషయంలో కూటమి టార్గెట్‌గా వైసీపీ. జగన్ ఫ్యామిలీ సాగర తీరంలో సేద తీరేందుకు..అద్భుతమైన ప్యాలెస్ కట్టారని ముందు నుంచి ఆరోపిస్తూ వస్తోంది కూటమి. అందులో బాత్ టబ్‌లు, లైటింగ్ అరేంజ్‌మెంట్స్..సీ వ్యూ..అంతా జగన్ ఇష్ట ప్రకారం..అతని కుటుంబ సౌఖ్యం కోసం నిర్మించారని విమర్శిస్తున్నారు. ఈ అలిగేషన్స్‌ను తిప్పికొట్టడంతో వైసీపీ ఇప్పటికీ ఫెయిల్ అవుతూ వస్తూనే ఉంది.ఈ క్రమంలో అదే రుషికొండ భవనాలను అస్త్రంగా చేసుకుని జగన్‌ను, వైసీపీని సందర్భం దొరికినప్పుడల్లా ర్యాగింగ్ చేస్తున్నాయి కూటమి పార్టీలు. పైగా మెంటల్ హాస్పిటల్‌గా మారుస్తామన్న ప్రతిపాదనను తెరమీదకు తెచ్చి ఇండైరెక్టుగా జగన్‌ను టార్గెట్ చేస్తోంది. వైసీపీ హయాంలో తుగ్లక్ పాలన జరిగిందని..టీడీపీ, బీజేపీ, జనసేన మొదటి నుంచి విమర్శిస్తూ వస్తున్నాయ్. కానీ ఇది రాజకీయ విమర్శగానే భావించారు జనం. కానీ ఇప్పుడు రుషికొండ భవనాలను మెంటల్ హాస్పిటల్‌గా మారుస్తామన్న టాక్‌తో..మళ్లీ జగన్‌ను ర్యాగింగ్ చేస్తోంది కూటమి. రుషికొండ భవనాలపై ప్రభుత్వం నిర్ణయం ఎలా ఉండబోతుందో..వైసీపీ రియాక్షన్ ఏంటో చూడాలి మరి.

# దేవినాని అవినాష్ కు కలిసి రాని కాలమేనా

**విజయవాడ, అక్టోబరు 16 పెన్ పవర్:** వైసీపీకి చెందిన యువనేత దేవినేని అవినాష్ ఈసారి నియోజకవర్గం మార్చబోతున్నారు. దేవినేని నెహ్రూ కుమారుడిగా రాజకీయాల్లోకి వచ్చిన దేవినేని అవినాష్ ఇప్పటి వరకూ చట్టసభల్లో అడుగు పెట్టలేదు. ఒకప్పుడు విజయవాడ రాజకీయాలను ఒక ఊపు ఊపిన దేవినేని కుటుంబం ఇప్పుడు గెలుపు కోసం పరితపించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దేవినేని నెహ్రూ విషయంలో అలా జరగలేదు. ఆయన ఎమ్మెల్యేగా, మంత్రిగా అనేక పదవులు అనుభవించారు. దమ్మున్న నేతగా జనంలో ముద్ర పడ్డారు. కానీ ఆయన తనయుడు దేవినేని అవినాష్ కు మాత్రం రాజకీయాలు కలిసి రావడం లేదనే అనిపిస్తుంది. ఆయన గత కొన్ని ఎన్నికల నుంచి పోటీ చేయడం ఓటమి పాలు కావడం సాధారణంగా మారింది. దేవినేని నెహ్రూ జీవించి ఉన్న సమయంలోనే 2014లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విజయవాడ పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2016 లో తన తండ్రి నెహ్రూతో కలసి దేవినేని అవినాష్ టీడీపీలో చేరారు. నాడు టిక్కెట్ దక్కకపోయినా రాష్ట్ర టీడీపీ యువత



అధ్యక్షుడిగా చంద్రబాబు నాయుడు నియమించారు. 2019 ఎన్నికల్లో గుడివాడ టిక్కెట్ దక్కింది. టీడీపీ నుంచి పోటీ చేసిన దేవినేని అవినాష్ నాటి ఎన్నికల్లో కొడాలి నాని చేతిలో ఓటమి పాలయ్యారు. తర్వాత ఆయన అదే ఏడాది వైసీపీలో చేరారు. దేవినేని అవినాష్ ను విజయవాడ తూర్పు నియోజకవర్గం ఇన్ ఛార్జిగా వైసీపీ అధినేత జగన్ నియమించారు. ఆ రకంగా టిక్కెట్ దక్కుతుందని ఆయన భావించారు. పెనమలూరు నుంచి... 2024 ఎన్నికల్లో విజయవాడ తూర్పు నియోజకవర్గ అభ్యర్థిగా దేవినేని అవినాష్ పేరును ప్రకటించారు.కానీ ఆ ఎన్నికల్లో దేవినేని అవినాష్ తో పాటు వైసీపీ కూడా అధికారం కోల్పోయింది. దీంతో పాటు అనేక కేసులు దేవినేని అవినాష్ పై నమోదయ్యాయి. అదే సమయంలో తూర్పు నియోజకవర్గం కంటే తనకు పెనమలూరు నియోజకవర్గం బెటర్ అని పార్టీ అధినేత జగన్ కు చెప్పినట్లు తెలిసింది. పెనమలూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసేలా ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు. తన తండ్రి దేవినేని నెహ్రూ గతంలో కంకిపాడు నియోజకవర్గం నుంచి పోటీ చేయడంతో అక్కడ తనకు బలమైన ఓటు బ్యాంకు ఉందనినమ్ముతున్నారు. మరి జగన్ పెనమలూరు విషయంలో దేవినేని అవినాష్ కోరికను తీరుస్తారా? లేదా? అన్నది చూడాలి.

## ముగ్గురే ఇండియన్స్.. కోహ్లీ, బుమ్రా లేరు: కమ్మిన్స్ ఆల్ టైమ్ ఇండియా, ఆస్ట్రేలియా కంబైన్డ్ జట్టు ఇదే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా వన్డే కెప్టెన్ పాట్ కమ్మిన్స్ అక్టోబర్ 19 నుంచి టీమిండియాతో జరగబోయే వన్డే, టీ20 సిరీస్ కు దూరమయ్యాడు. ఐపీఎల్ తర్వాత వెస్టిండీస్ తో జరిగిన టెస్ట్ సిరీస్ లో గాయపడిన ఈ ఆసీస్ కెప్టెన్ యాషెస్ ఆడడం కూడా అనుమానంగా మారింది. 2023 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ తో 2023 వన్డే వరల్డ్ కప్ ను ఆస్ట్రేలియాకు అందించిన కమ్మిన్స్ ఈ సిరీస్ లో లేకపోవడం ఆసీస్ కు మైనస్ గా మారింది.

కమ్మిన్స్ గైర్హాజరీలో వైస్ కెప్టెన్ మిచెల్ మార్ష్ ఆస్ట్రేలియా జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించనున్నాడు. ఈ సిరీస్ కు ముందు కమ్మిన్స్ ఒక ఇంటర్వ్యూలో తన ఆల్ టైం ఇండియా, ఆస్ట్రేలియా కంబైన్డ్ జట్టును ప్రకటించాడు. కమ్మిన్స్ ప్రకటించిన ప్లేయింగ్ 11 లో కేవలం ముగ్గురు మాత్రమే ఇండియన్ ప్లేయర్లు మాత్రమే ఉండడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. స్టార్ స్పోర్ట్స్ కోసం జరిగిన ప్రోమో షూట్ సందర్భంగా జరిగిన ఈ ఇంటర్వ్యూలో.. ఓపెనర్లుగా టీమిండియా దిగ్గజ బ్యాటర్ సచిన్ టెండూల్కర్ తో పాటు ఇటీవలే క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన డేవిడ్ వార్నర్ ను ఎంచుకున్నాడు. మూడో స్థానంలో ఆస్ట్రేలియా ఆల్ టైం బెస్ట్ బ్యాటర్ రికీ పాంటింగ్ ను ఎంపిక చేశాడు. నాలుగు ఐదు స్థానాల్లో ఇద్దరు ఆసీస్ ప్లేయర్లకు ఛాన్స్ ఇచ్చాడు. నాలుగు, ఐదు స్థానాలకు స్టీవ్ స్మిత్, వాట్సన్ లను ఎంచుకున్నాడు. ఫినిషర్ గా మైఖేల్ బెవాన్ ను వికెట్ కీపర్ బ్యాటర్ గా ఎంఎస్ ధోనిని తన జట్టులో చేర్చుకున్నాడు.

బౌలింగ్ లోనూ ఎక్కువగా ఆసీస్ బౌలర్లను ఎంపిక చేశాడు. స్పీడ్ స్టార్ బ్రెట్ లీతో పాటు ఆల్ టైం బెస్ట్ ఆస్ట్రేలియా పేసర్ గ్లెన్ మెగ్రాత్ కు ఛాన్స్ ఇచ్చాడు. టీమిండియాలో జహీర్ ఖాన్ కు ఎంపిక చేశాడు. ఏకైక స్పిన్నర్ గా షేన్ వార్న్ ను తన ప్లేయింగ్ 11లో చేర్చుకున్నాడు. వన్డేల్లో అద్భుతమైన గణాంకాలను కలిగిన విరాట్ కోహ్లీని కమ్మిన్స్ ఎంచుకోకపోవడం షాకింగ్ కు గురి చేసింది. ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాతో పాటు రోహిత్ శర్మను కూడా పక్కనపెట్టాడు. రాహుల్ ద్రవిడ్, సౌరవ్ గంగూలీ, స్టార్క్, గిల్ క్రిస్ట్, హేడెన్ లకు సైతం కమ్మిన్స్ జట్టులో ఛాన్స్ ఇవ్వలేదు.

**కమ్మిన్స్ ఆల్ టైమ్ ఇండియా, ఆస్ట్రేలియా కంబైన్డ్ జట్టు:**

డేవిడ్ వార్నర్, సచిన్ టెండూల్కర్, రికీ పాంటింగ్, స్టీవెన్ స్మిత్, షేన్ వాట్సన్, మైఖేల్ బెవాన్, ఎంఎస్ ధోని, షేన్ వార్న్, బ్రెట్ లీ, జహీర్ ఖాన్, గ్లెన్ మెక్‌గ్రాత్

## రిటైర్మెంట్ వార్తలకు చెక్: రెస్ట్ లేకుండానే ప్రాక్టీస్‌లో బిజీ బిజీ.. నెట్స్‌లో చెమటోడుస్తున్న కోహ్లీ

**హైదరాబాద్ పెన్ పవర్:** వెస్టిండీస్ తో సిరీస్ ముగిసిన తర్వాత ఒక్క రోజు కూడా గ్యాప్ లేకుండా టీమిండియా ఆస్ట్రేలియా టూర్ కు బయలుదేరింది. బుధవారం (అక్టోబర్ 15) ఢిల్లీ ఎయిర్ పోర్ట్ నుంచి భారత జట్టు రెండు బ్యాచ్ లుగా ఆస్ట్రేలియా చేరుకుంది. ఉదయం వెళ్లిన బ్యాచ్‌లో సీనియర్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో పాటు టెస్టు, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్, ఓపెనర్ యశస్వి జైస్వాల్, ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి, పేసర్లు అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ ఉన్నారు. కోచ్ గౌతమ్ గంభీర్ సహా మిగిలిన ప్లేయర్లు, సపోర్ట్ స్టాఫ్?సాయంత్రం మరో బృందంగా బయల్దేరింది. ఈ నెల19న పెర్త్‌లో జరిగే తొలి వన్డేతో ఈ టూర్ మొదలవనుంది. ఆ తర్వాత అడిలైడ్, సిడ్నీలో మిగిలిన రెండు మ్యాచ్‌లు జరగనున్నాయి. ఆస్ట్రేలియాలోకి అడుగుపెట్టిన వెంటనే స్టార్ బ్యాటర్, టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. ఒక్క రోజు రెస్ట్ లేకుండానే నెట్స్ లో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తూ తీవ్రంగా శ్రమించాడు. ఫీల్డింగ్ లోనూ క్యాచ్ లు పడుతూ బిజీగా గడిపాడు. అన్నిటికి మించి కోహ్లీ స్లిమ్ లుక్ లో అదిరిపోయాడు. తన ఫిట్ నెస్, ఎనర్జీతో ఫ్యాన్స్ ను ఫిదా చేస్తున్నాడు. ఏడు నెలల తర్వాత కోహ్లీ అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతుండడంతో ఈ మ్యాచ్ పై భారీ హైప్ నెలకొంది.

వన్డే సిరీస్ తర్వాత ఈనెల29 నుంచి ఐదు టీ20ల సిరీస్ కూడా జరగనుంది. టీ20లు, టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన లెజెండ్స్ కోహ్లీ, రోహిత్ చాన్నాళ్ల తర్వాత ఇండియా జట్టు తరఫున మళ్లీ బరిలోకి దిగనుండటంతో వన్డే సిరీస్‌పై అందరిలో ఆసక్తి పెరిగింది. ఈ సిరీస్ ఇద్దరి వన్డే ఫ్యూచర్‌ను డిసైడ్ చేస్తుందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కోహ్లీ టెస్ట్, టీ20 ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో ప్రస్తుతం వన్డేలు మాత్రమే ఆడుతున్నాడు. 2027



వన్డే వరల్డ్ కప్ ఆడడమే తన లక్ష్యమని ఇప్పటికే పరోక్షంగా తన అభిప్రాయాన్ని తెలిపాడు.

**పోరాటం ఆగదు:**

ఇప్పటికే టెస్టు, టీ20 ఫార్మాట్లకు గుడ్ బై చెప్పిన కోహ్లీ వన్డేలకు కూడా వీడ్కోలు పలుకుతాడని.. ఆస్ట్రేలియా వన్డే సిరీసే కోహ్లీకి చివరిదని ప్రచారం జరుగుతోంది. కోహ్లీ 2027 వన్డే వరల్డ్ కప్ ఆడటం డౌటేనని వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో కోహ్లీ అభిమానులు గందరగోళానికి గురైతున్నారు.

ఇక తమ అభిమాన ఆటగాడిని గ్రౌండ్?లో చూడలేమా అని బాధపడుతున్నారు. ఈ క్రమంలో తన రిటైర్మెంట్ గురించి పుకార్లు షికార్లు చేస్తోన్న వేళ విరాట్ క్లోహీ ఇంట్రెస్టింగ్ ట్వీట్ చేశాడు. "పోరాటం ఆపాలని ఎప్పుడైతే నిర్ణయించుకుంటామో అప్పుడే మనం ఓడిపోయినట్లు" అని ఆసక్తికర ట్వీట్ చేశాడు కోహ్లీ. ఈ ట్వీట్ చూసిన కోహ్లీ అభిమానులు సంబరపడుతున్నారు.

## మ్యాచ్‌లతో అన్ని జట్లు బిజీ బిజీ: కళకళలాడుతున్న అంతర్జాతీయ క్రికెట్ షెడ్యూల్

**హైదరాబాద్ పెన్ పవర్:** అంతర్జాతీయ క్రికెట్ లో అన్ని దేశాలు మ్యాచ్ లతో బిజీగా మారనున్నాయి. ఈ వారంలో శ్రీలంక తప్పితే అన్ని దేశాలు క్రికెట్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాయి. మరోవైపు మహిళల వరల్డ్ కప్ కూడా జరుగుతుంది. ఇందులో భాగంగా మొదట న్యూజిలాండ్, ఇంగ్లాండ్ జట్లు పరిమిత ఓవర్ల క్రికెట్ ఆడనున్నాయి. శనివారం (అక్టోబర్ 18) ఇరు జట్ల మధ్య తొలి టీ20 ప్రారంభం కానుంది. మొత్తం మూడు టీ20 మ్యాచ్ లు జరగనున్నాయి. సోమవార (అక్టోబర్ 20) రెండో టీ20.. గురువారం (అక్టోబర్ 23) వరుసగా రెండు, మూడు టీ20 మ్యాచ్ లు జరుగుతాయి. శనివారం (అక్టోబర్ 18) బంగ్లాదేశ్, వెస్టిండీస్ సిరీస్ ప్రారంభం కానుంది. మూడు వన్డే మ్యాచ్ ల కోసం వెస్టిండీస్ బంగ్లాదేశ్ లో పర్యటిస్తుంది. శనివారం తొలి వన్డే.. మంగళవారం (అక్టోబర్ 21), గురువారం (అక్టోబర్ 23) వరుసగా రెండు, మూడు వన్డే మ్యాచ్ లు జరుగుతాయి. అక్టోబర్ 27, 29, 31 వరుసగా మూడు టీ20 మ్యాచ్ లు జరుగుతాయి. పాకిస్థాన్, సౌతాఫ్రికా జట్ల మధ్య రెండు టెస్ట్ సోమవారం (అక్టోబర్ 20) నుంచి ప్రారంభమవుతుంది. అక్టోబర్ 28, 31 నవంబర్ 1 న వరుసగా మూడు టీ20 మ్యాచ్ ల సిరీస్ జరుగుతుంది. జింబాబ్వే, ఆఫ్ఘనిస్తాన్ జట్ల మధ్య ఏకైక టెస్ట్ అక్టోబర్ 20 నుంచి ప్రారంభం కానుంది.



**అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియా, ఇండియా సిరీస్:**

2020 తర్వాత ఇండియా తొలిసారి వైట్ బాల్ ఫార్మాట్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. అక్టోబర్ 19 నుంచి 25 వరకు వన్డే సిరీస్.. అక్టోబర్ 29 నుంచి నవంబర్ 8 వరకు టీ20 సిరీస్ జరుగుతుంది. అక్టోబర్ 19న పెర్త్ లో తొలి వన్డేతో టూర్ మొదలవుతుంది. అక్టోబర్ 23 న అడిలైడ్ లో రెండో వన్డే.. అక్టోబర్ 25 న సిడ్నీలో మూడో వన్డే జరుగుతుంది. ఆ తర్వాత టీ20 సిరీస్ జరుగుతుంది. అక్టోబర్ 29 న మనుకా ఓవల్ లో తొలి టీ20 ప్రారంభమవుతుంది. ఆ తర్వాత మెల్‌బోర్న్, హోబర్ట్, గోల్డ్ కోస్ట్, బ్రిస్బేన్ లలో వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు టీ20 మ్యాచ్ లు ఆడాల్సి ఉంది.



## నాగ్ 100వ రాజకీయాలు.. అదిరిపోయేలా డబుల్ ట్విస్ట్!





కింగ్ అక్కినేని నాగార్జున తన కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన 100వ సినిమాను ఇటీవలే పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. 'కూలీ', 'కుబేర' వంటి చిత్రాల్లో నెవ్వర్ బిఫోర్ పాత్రలతో ప్రయోగాలు చేసిన నాగ్, తన మైల్ స్టోన్ మూవీ కోసం ఒక పవర్ ఫుల్ సబ్జెక్ట్‌ను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు సంబంధించి రోజుకో ఆసక్తికరమైన వార్త బయటకు వస్తూ అక్కినేని అభిమానుల్లో అంచనాలను పెంచుతోంది.

లేటెస్ట్ గా జానర్, నాగ్ క్యారెక్టర్, కీలకమైన నటీనటుల ఎంపికపై ఒక క్రేజీ బజ్ ఇండస్ట్రీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. లేటెస్ట్ టాక్ ప్రకారం, నాగార్జున 100వ చిత్రం ఒక హై వోల్టేజ్ పొలిటికల్ డ్రామాగా తెరకెక్కనుంది. రాజకీయ నేపథ్యం అనగానే ప్రేక్షకుల్లో ఒక రకమైన ఆసక్తి నెలకొంటుంది. దానికి తోడు, ఈ చిత్రంలో నాగార్జున ఏకంగా ద్విపాత్రాభినయం చేయబోతున్నారని టాక్.ఒకే సినిమాలో రెండు విభిన్నమైన షేడ్స్ ఉన్న పాత్రల్లో కింగ్‌ను చూడటం అభిమానులకు కనుల పండుగే. కెరీర్లో ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించిన నాగ్, తన వందో చిత్రంలో పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో డ్యూయల్ రోల్ చేస్తున్నారనే వార్త సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. ఈ పాత్రలు ఎలా ఉండబోతున్నాయి, వాటి మధ్య ఉన్న సంబంధం ఏంటి అనేది ప్రస్తుతానికి సస్పెన్స్‌గా ఉంది.ఈ సినిమాలో మరో ముఖ్యమైన పాయింట్ ముఖ్యమంత్రి పాత్ర అని తెలుస్తోంది. కథలో అత్యంత కీలకంగా ఉండే ఈ పవర్‌ఫుల్ సీఎం పాత్ర కోసం మేకర్స్ ఒక స్టార్ హీరోయిన్‌ను సంప్రదిస్తున్నారని తెలుస్తోంది. ఆ పాత్రకు ఎవరు ఎంపికవుతారనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇదిలా ఉండగా, ఈ సినిమాలో మరో కీలక పాత్ర కోసం నాగార్జున ఎవర్ గ్రీన్ పెయిర్, టబును కూడా తీసుకుంటున్నారని గత కొద్ది రోజులుగా ప్రచారం జరుగుతోంది. అయితే ఆమెనే సీఎం రోల్ కోసం సెలెక్ట్ చేశారా అనేది తెలియాల్సి ఉంది.దాదాపు 27 ఏళ్ల తర్వాత 'నిన్నే పెళ్లాడతా' కాంబో మళ్లీ తెరపైకి వస్తే, సినిమాకు అదనపు ఆకర్షణ వచ్చినట్లే. ఒకవేళ సీఎం పాత్రలో ఒక స్టార్ హీరోయిన్, మరో ముఖ్య పాత్రలో టబు ఇద్దరూ నటిస్తే, ఈ సినిమా స్టార్ కాస్టింగ్ పరంగా నెక్స్ట్ లెవెల్‌లో ఉంటుంది. 'లాటరీ కింగ్' అనే టైటిల్ ప్రచారంలో ఉన్నప్పటికీ, పొలిటికల్ డ్రామా కావడంతో టైటిల్‌పై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఏదేమైనా, నాగార్జున 100వ చిత్రాన్ని నిర్మాతలు భారీ బడ్జెట్‌తో, ఏమాత్రం రాజీ పడకుండా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్నట్లు టాక్. పొలిటికల్ థ్రిల్లర్, డ్యూయల్ రోల్, స్టార్ హీరోయిన్ల కలయికతో ఈ సినిమా నాగార్జున కెరీర్‌లో ఒక బిగ్ హిట్ గా నిలిచే అవకాశం ఉంది. మరి ఈ వార్గాలపై ఎప్పుడు క్లారిటీ ఇస్తారో చూడాలి.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com